# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 22-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 148 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ఇస్రో 'చంద్రయాన్-3'కి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డు..

### ప్రకటించిన ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్..!

హైదరాబాద్ జూలై 21 (( నిజం చెపుతాం న్యూస్

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ విజయవంతంగా నిర్వహించిన చంద్రయాన్-3 ప్రాజెక్టుకు అరుదైన గౌవరం దక్కింది. అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ చంద్రయాన్-3కి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డును ప్రకటించింది. అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ చంద్రయాన్-3కి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టు చారిత్రాత్మక విజయమని పేర్కొంది. అక్టోబర్ 14న ఇటలీలోని మిలాన్‌లో జరుగనున్న 75వ అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును అందజేయనున్నది. ఇస్రో చంద్రయాన్-3 ల్యాడర్ ఆగస్టు 23, 2023న రోజున చంద్రుడిపై విజయవంతంగా ల్యాండ్ చేసిన విషయం తెలిసిందే. దాంతో అమెరికా, రష్యా, చైనాలతో భారత్ చంద్రుడిపై అడుగుపెట్టాయని అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ సమాఖ్య పేర్కొంది.




ఇస్రో మిషన్ చంద్రయాన్-3 శాస్త్రీయ ప్రయోగాలు, తక్కువ ఖర్చుతో కూడిన ఇంజినీరింగ్‌కు ప్రత్యేక ఉదాహరణ అని.. ఇది అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు ఉన్న భారీ సామర్థ్యానికి చిహ్నమని పేర్కొంది. చంద్రుడి నిర్మాణం, భూగర్భ శాస్త్రంలో కనిపించని అంశాలను చంద్రయాన్-3 వెలుగులోకి తీసుకువచ్చిందని పేర్కొంది. ఈ మిషన్ కొత్త ప్రయోగాలకు గ్లోబల్ అచీవ్‌మెంట్ అని, చంద్రయాన్-3 ఎన్నో విజయాలు సాధించిందంటూ ప్రశంసించింది. గతేడాది ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్‌ను భారత్ విజయవంతంగా ఇస్రో ల్యాండింగ్ చేసింది. అమెరికా, చైనా, రష్యా తర్వాత చంద్రుడిపై కాలుపెట్టిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. ఇప్పటి వరకూ ఏ దేశం వెళ్లని చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది.

రెండు వారాల పాటు పరిశోధనలు సాగించేలా వీలుగా విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను ఇస్రో రూపొందించింది. విక్రమ్ ల్యాండ్ అయిన తర్వాత లోపలి నుంచి బయటకు వచ్చిన ప్రజ్ఞాన్ రోవర్.. 100 మీటర్లు దూరం ప్రయాణించి అక్కడ సమాచారాన్ని సేకరించింది. ఆ తర్వాత ల్యాండర్, రోవర్‌లు స్లీప్ మోడ్‌లోకి వెళ్లాయి. రెండు వారాల తర్వాత మేల్కొలిపే ప్రయత్నం చేసినా ఇస్రో శాస్త్రవేత్తల ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో అవి శాశ్వత నిద్రలోకి వెళ్లినట్టు శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. చంద్రయాన్-3 విజయవంతంతో జోరుమీదున్న భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో.. చంద్రయాన్-4 ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌లో చంద్రుడిపై నమూనాలను సేకరించి మళ్లీ తిరిగి భూమిపైకి చేరుకోనున్నది. మిషన్‌ను 2026 నాటికి నిర్వహించాలని ఇస్రో భావిస్తున్నది.



# మేడిగడ్డపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష

ఢిల్లీ **జూలై 21** (( నిజం చెపుతాం న్యూస్

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు, పరీక్షలు,కమిషన్ విచారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమావేశమయ్యారు.ఢిల్లీలో శనివారం జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను వారికి తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జరగనున్న ఎన్‌డీఎస్‌ఏ సమావేశంలో అధికారులు, ఇంజినీర్లు సమావేశంపైన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

# కేరళలో నిపా కేసు..

### ప్రత్యేక బృందాన్ని పంపిన కేంద్రం..!

ఢిల్లీ **జూలై 21** (( నిజం చెపుతాం న్యూస్




కేరళ మలప్పురం జిల్లాకు చెందిన 14 సంవత్సరాల బాలుడు నిపా వైరస్‌తో ప్రాణాలు కోల్పోయాడు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. వైరస్‌ను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాన్ని పంపనున్నది. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. 14 సంవత్సరాల బాలుడు అక్యూట్ ఎన్‌సెఫాలిటిస్ సింద్రోమ్‌తో బాధపడుతున్నాడని, కోజికోడ్‌లోని ఉన్నత ఆరోగ్య కేంద్రానికి తరలించే ముందు పెరింతల్‌మన్నలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించి చికిత్స అందజేసినట్లు పేర్కొన్నారు. బాలుడి నమూనాలను పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా.. పరీక్షల్లో నిపా వైరస్ నిర్ధారణ అయ్యిందని పేర్కొంది. ఈ వైరస్ గబ్బిలాల ద్వారా వ్యాప్తి చెందుతుందని.. గబ్బిలాలు తిన్న కలుషిత పండ్లను అనుకోకుండా మనుషులు తిన్న సమయంలో వైరస్ సోకే అవకాశం ఉంటుందని పేర్కొంది. నిపా వైరస్ ఇంతకు ముం దు కేరళలో నమోదైందని.. చివరి కేసు 2023లో కోజికోడ్ జిల్లాలోనే గుర్తించినట్లు పేర్కొంది. ఈ విషయంపై గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ మాట్లాడుతూ కొన్నేళ్ల కిందట కేరళలో నిపా వైరస్ వ్యాప్తి చెందిందని.. ఆ తర్వాత వెంటనే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, అధికారులు, వైద్య సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తీసుకువస్తారని ఆశిస్తున్నానన్నారు. బాలుడి కుటుంబం, కేసు నమోదైన పరిసర ప్రాంతాల్లో పాజిటివ్ కేసుల ను వెంటనే గుర్తించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వా నికి సూచించింది.గత 12 రోజుల్లో బాలుడి కాంటాక్టులను గుర్తించడం ప్రారంభించాలని.. వెంటనే వారిని ఐసోలేషన్‌కు తరలించాలని.. అనుమా నిత వ్యక్తులను గుర్తించాలని సూచించింది. 'వన్ హెల్త్' మిషన్ కింద జాయింట్ అవుట్‌బ్రేక్ రెస్పాన్స్ టీమ్‌ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఎపిడెమియోలాజికల్ లింక్స్‌ను గుర్తించేందుకు, సాంకేతిక సహాయాన్ని అందించేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (%×జవీ=%) మోనోక్లోనల్ యాంటీబాడీలను పంపిందని తెలిపింది.

# సనత్‌నగర్‌లో దారుణం...

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి అనుమానాస్పద మృతి

హైదరాబాద్ జూలై 21 (( నిజం చెపుతాం న్యూస్

హైదరాబాద్ నగర పరిధిలోని సతన్‌నగర్‌లో దారుణ ఘటన చోటు చేసుకున్నది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతుల్లో భార్యాభర్తలతో పాటు కొడుకు ఉన్నారు. ఘటన జేక్‌కాలనీలోని ఆకృతి రెసిడెన్సిలో చోటు చేసుకున్నది. హైదరాబాద్ నగర పరిధిలోని సతన్‌నగర్‌లో దారుణ ఘటన చోటు చేసుకున్నది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతుల్లో భార్యాభర్తలతో పాటు కొడుకు ఉన్నారు. ఘటన జేక్‌కాలనీలోని ఆకృతి రెసిడెన్సిలో చోటు చేసుకున్నది. మృతులను ఆర్ వెంకటేశ్ (55), మాధవి (50), హరి (30)గా గుర్తించారు. బాత్‌రూంలో ముగ్గురి మృతదేహాలను కాలనీ వాసులు గుర్తించి.. పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్ అపార్ట్‌మెంట్‌లో ఓ మహిళ పని చేస్తుంది. ఉదయం సమయంలో ఇంట్లో పని చేసేందుకు వచ్చింది. తన పని పూర్తి చేసుకొని బాత్‌రూం లాక్ చేసి ఉండడంతో వెళ్లిపోయింది. తిరిగి సాయంత్రం 3గంటల సమయంలో మళ్లీ అపార్ట్‌మెంట్‌కు చేరుకుంది. బాత్‌రూం డోర్ లాక్ చేసి ఉండడంతో అనుమానం వచ్చి పక్కనే నివాసం ఉంటున్న వారికి సమాచారం అందించింది. కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు బాత్‌రూం రోడ్‌ను పగులగొట్టి చూడగా.. ముగ్గురు విగతజీవులై కనిపించారు.అయితే, మొదటి విద్యుదాఘాతంతో చనిపోయారని పోలీసులు భావించినా.. ఆ తర్వాత అనుమానాస్పద మృతి చెందారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు కరెంటు షాక్‌తో మృతి చెందారనే ఆనవాళ్లు కనిపించలేదు. గీజర్, మరో విద్యుత్ వైరును తాకినట్లుగా పోలీసులకు ఆధారాలు కనిపించలేదు. దీంతో పోలీసులు క్లూస్ టీంను రప్పించి.. ఆధారాలను సేకరిస్తున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించిన అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించనున్నారు. అయితే, వెంకటేశ్ ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నట్లుగా సమాచారం. భార్యాభర్తలు, కొడుకు మృతితో అపార్ట్‌మెంట్ వాసులు భయాందోళనకు గురయ్యారు. పూర్తి సమాచారం చెప్పేందుకు సైతం ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రస్తుతం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. మృతుల కుటుంబం, బంధువుల గురించి ఆరా తీస్తున్నారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి

- ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- మాజీ ఎంపీ బోయినపల్లి డిమాండ్

హైదరాబాద్,జూలై 21నిజంచెపుతాం న్యూస్

రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉకు కార్మాగారం నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించాలని, తెలంగాణలోని ప్రతి జిల్లా కేంద్రంలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు రాష్ట్ర కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు.

బీఆర్ఎస్ ఎంపీలుగా తాము ఉన్నప్పుడు చాలా అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తి రాష్ట్రానికి రావాల్సినవి సాధించుకున్నామని గుర్తుచేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పదిహేను రోజులుగా కేంద్రానికి ఎలాంటి వినతిపత్రాలు ఇవ్వలేదని మండిపడ్డారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ఒక్కరోజు మాత్రమే సమయం ఉన్నందున, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు, ప్రాజెక్టులను సాధించుకోవాలని డిమాండ్ చేశారు.

### విభజన సమస్యల పరిష్కారంలో మోదీ విఫలం

రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై దృష్టి పెట్టడంలో పదేండ్లుగా మోదీ ప్రభుత్వం విఫలమైందని వినోద్‌కుమార్ విమర్శించారు. మిత్రపక్షాలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన మోదీ ఐదేండ్ల పాలనకు ఈ బడ్జెట్ పునాది వంటిదని పేర్కొన్నారు.

# గోదావరికి పోటెత్తిన వరద

### తొలి ప్రమాద హెచ్చరిక జారీ..

హైదరాబాద్ జూలై 21 (( నిజం చెపుతాం న్యూస్

ఎగువ నుంచి వరద పోటెత్తడంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. తాజాగా భద్రాచలం వద్ద నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరదనీరు పోటెత్తడంతో భద్రాచలం స్నానఘట్టం మెట్ల వరకు నీరు చేరింది. ప్రస్తుతం ఇక్కడ 9 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది.


ఇక వరదల కారణంగా నీటిమట్టం 48 అడుగులకు చేరితే అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. గోదావరి వరద ఉధృతి పెరుగుతుండటంతో ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. చర్ల మండలం వద్ద ఈత వాగుపై నుంచి వరద నీరు పారడంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలం వద్ద సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది

భద్రాచలం నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు వెళ్లే ప్రధాన రహదారి చట్టి వద్ద వరద నీరు చేరడంతో తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. 163వ నెంబరు జాతీయ రహదారిపై వరదనీరు చేరింది. దీంతో ఈ జాతీయ రహదారిలో వాహనాల రాకపోలను అధికారులు నియంత్రించారు. వాహనాలు వెళ్కుండా ట్రాక్టర్లు, ట్రక్కులను అడ్డం పెట్టారు.



# టైటిల్ విజేతగా భారత టెన్నిస్ స్టార్ యుకీ బాంబ్రీ జోడీ..

హైదరాబాద్ జూలై 21 (( నిజం చెపుతాం న్యూస్



స్విస్ ఓపెన్ పురుషుల డబుల్స్ ఫైనల్‌లో బాంబ్రీ, అల్బానో ఒలివెట్టి జోడీ విజయం సాధించింది. టైటిల్ పోరులో బాంబ్రీ జోడీ అదరగొట్టింది. ఫ్రాన్స్‌కు చెందిన ఫాబ్రిస్ మార్టిన్, ఉగో హంబర్ జంటను 3-6, 6-3, 10-6 తేడాతో ఓడించి ట్రోఫీని ముద్దాడారు. దాంతో భారత యువ ఆటగాడు బాంబ్రీ ఖాతాలో మూడో ఏటీపీ టైటిల్ చేరింది. అయితే ఇప్పటి వరకు అతడు అందుకున్న టైటిల్స్ కూడా 250 సిరీస్ లోవే కావడం విశేషం.

# ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా నాలాలపై అక్రమ కట్టడాలు ఎవరు కట్టవద్దు-నూకల వేణుగోపాల్ రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 21 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలో నాలాలపై అక్రమ కట్టడాల నిర్మాణం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు మరియు ఇతర వ్యర్ధాలు సరిగా వెళ్లక, దిగువన ఉండే పేద ప్రజల ఇళ్లలోకి చేరిపోతున్నాయి. దీనివల్ల వారు తీవ్రమైన అనారోగ్యాలకు గురవడమే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు.


ఈ అక్రమ కట్టడాల వల్ల నాలలపై నిర్మించిన కుటుంబాలు కూడా ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే, ఈ అక్రమ కట్టడాలను ఎవరూ ప్రోత్సహించకుండా, పట్టణంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. రాజకీయాలకతీతంగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలి.ముఖ్యంగా, ఈ వర్షాకాలంలో వర్షపు నీరు మరియు వ్యర్ధాలు నిలువ ఉండటం వల్ల మలేరియా, డెంగు వంటి అనేక రకాల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. అందుకే, ముందుగానే జాగ్రత్తగా అక్రమ కట్టడాలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులకు మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాము అని వేణుగోపాల్ రెడ్డి అన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 21(నిజం చెపుతాం). మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారు ఈరోజు గురు పౌర్ణమి సందర్భంగా మిర్యాలగూడలోని ప్రముఖ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి యొక్క మహత్తు గురించి, గురువు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. గురువు మార్గదర్శకుడు, జ్ఞానానికి మార్గం చూపే వాడు అని చెప్పారు.ఈ ప్రత్యేక పూజల్లో భాగంగా, లక్ష్మారెడ్డి గారు సాయిబాబా విగ్రహానికి అభిషేకం చేసి, ఆరతి సమర్పించారు. పూజలో పాల్గొన్న అనేక మంది భక్తులతో కలిసి ఆయన పూజారుల ఆశీస్సులు స్వీకరించారు. సాయిబాబా మందిరం వద్ద ప్రత్యేక అలంకారాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు.గురువు పట్ల అభిమానంతో, ఆయన ఆశీస్సులు పొందడానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గురు పౌర్ణమి వేడుకలు భక్తి భావనతో, ఆధ్యాత్మికతతో నిండుగా సాగాయి. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి గారు భక్తుల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు బాంధవుడు సిఎం రేవంత్ రెడ్డి



హామీల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం జులై 21 (నిజంచెపుతాం):రైతు బాంధవుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం మండలం చిమిర్యాల మాజీ సర్పంచ్,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ సమక్షంలో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చి రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నారని,గ్రామాల్లో రైతులు పండగలు చేసుకుంటున్నారని అన్నారు.31 వేల కోట్లతో 2 రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తుంది అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వంలో భాగస్వాములైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు... కన్నుల పండుగగా రథోత్సవం



మిర్యాలగూడ ప్రతినిధి జులై 21 (నిజం చెపుతాం). గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు హారతితో ప్రారంభించి శ్రీ నాగ సాయి, దత్తాత్రేయుడి విగ్రహాలకు పంచామృత అభిషేకములు జరిపారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహికంగా భజనలు చేసి పల్లకి ఉత్సవంలో పాల్గొన్నారు . మధ్యాహ్న హారతి అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్.. ఉపాధ్యక్షులు ప్రతాప్ కార్యదర్శులు నరేందర్, మట్టయ్య సోమన్న జగన్నాధ రావు జానకి రాముడు.. శ్రీనివాస బాబు రవి నాగన్న...విక్రం... వెంకన్న.. విజయ్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.. సాయంత్రం పట్టణంలో తడక మల్ల చౌరస్తా నుంచి రాజీవ్ కూడలి మీదుగా సాగర్ రోడ్డు గాంధీ విగ్రహం వరకు శ్రీ సాయినాధునికి రథోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. మేళ తాళాలు డప్పు వాయిద్యాలు కోలాటాల నడుమ... రథోత్సవం కన్నుల పండుగ సాగింది

# ఎస్ ఎల్ బి సి సొరంగంను నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి-జూలకంటి రంగారెడ్డి



**సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నా**

మిర్యాలగూడ ప్రతినిధి జులై 21 (నిజం చెపుతాం)

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం ప్రాజెక్ట్ ఎస్ఎల్బిసి(%వీ=ూ ూదీజ% )కి అంకురార్పణ జరిగి 19 సంవత్సరాలు గడిచినా ఇప్పటికి ఆ ప్రాజెక్ట్ ద్వారా ఆ ప్రాంత ప్రజల తాగు, సాగు నీటి కష్టాలు తీరలేదు. సొరంగ మార్గం ప్రాజెక్ట్ పనులు నత్త నడకన సాగుతు ఇప్పటికి ప్రారంబానికి నోచుకోలేదు. పాలకుల నిర్లక్ష్యం,నిధుల లేమితో ఎస్ ఎల్ బి సి పనులపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

నల్లగొండ జిల్లా,పాలమూరు జిల్లాలలోని చందం పేట, అచ్చంపేట, మండలాల పరిధిలో ఉన్న ఎస్ ఎల్ బీసి టన్నెల్ 1,టన్నెల్ 2,నక్కలగండి ప్రాజెక్ట్ పనులు పంధొమ్మిది ఏళ్లుగా నిధుల లేమితో నత్త నడకన సాగుతున్నాయి.ఎస్ ఎల్ బి సి కి అనుసంధానంగా ఉన్న పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పుట్టంగండి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పథకం)ఎస్ ఎల్ బీసీ నల్లగొండ జిల్లాలోని కరువు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు నీరు, తాగునీరు అందించే లక్ష్యంతో కృష్ణానదిపై ఈ ప్రాజెక్ట్ నిర్మించబడుతుంది.సాగర్ ఎడమ కాలువ పరిధిలోకి రాని ఎనిమిది లక్షల ఎకరాలకు

సాగునీరు,610 ఫ్లొరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంగా అప్పటి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆవశ్యకతకు అంకురార్పణ జరిగింది.నల్లగొండ జిల్లాలోని గ్రామాలకు సాగునీటికి, తాగునీటికి కృష్ణానది మాత్రమే ఆధారంగా ఉంది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రాని నల్లగొండ, ఖమ్మం జిల్లాలోని సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి 1970, 1973లలో లోనే శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు నీరు అందించాలని నివేదిక ఇవ్వడం జరిగింది. కానీ అప్పట్లో నీటి కేటాయింపులు జరగలేదు.దీంతో అప్పటి ప్రభుత్వం

1979 లిఫ్ట్ స్కీమును ప్రతిపాదించింది. నాగార్జునసాగర్ జలాశయం వెనుక తట్టు నుంచి నీటిని ఎత్తిపోయడానికి ఒక పథకం సర్వేకు, ఒక 1981 లో కోసం జీఓ 342 ద్వారా మరొక ఉత్తర్వును జారీ చేసింది. నల్లగొండ జిల్లాలోని సుమారు 3 లక్షల ఎకరాల ఎగువ భూములకు సాగునీరు, దారి పొడవున గ్రామాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా నిర్మించే శ్రీశైలం ఎడమ కాలువ పథకం కోసం 1979 ఆగస్టు 7న జీవో 315 ద్వారా హై లెవెల్ కాలువ సర్వేకు, 1981 ఆగస్టు 1న జీవో 342 ద్వారా సమగ్ర సర్వే ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. నాగార్జున సాగర్ జలాశయం నుండి పుట్టంగండి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసి అక్కంపల్లి జలాశయానికి చేర్చడంకోసం 46 కి మీ పొడవు కలిగిన గ్రావిటీ కాలువ తవ్వకానికి 1983 సెప్టెంబరు 1న ప్రభుత్వం జీవో 368 ద్వారా రు.1640.50 లక్షలకు అనుమతి లభించి అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతులమీదుగా ప్రారంభించబడింది.

అనేక కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. దాంతో, జల సాధన సమితి ఆధ్వర్యంలో నీటికోసం జిల్లావ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయి. 1996లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి 500లకు పైగా రైతులు, సామాన్య ప్రజలు నామినేషన్లు వేసి నీటి సమస్యను దేశం దష్టికి తీసుకుపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే ప్రాజెక్టు నిర్మాణానికి అంగీకరించింది. నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులు నర్రా రాఘవ రెడ్డి, బద్దు చౌహాన్, నంద్యాల నరసింహారెడ్డి, ఉజ్జిని నారాయణరావు, గుత్తా సుఖేందర్ రెడ్డి తదితరుల సహకారంతో శ్యాంప్రసాద్ రెడ్డి, పెంటారెడ్డి లాంటి తెలంగాణ ఇంజనీర్ల రూపకల్పనలో 100 మీటర్ల ఎత్తులో ఒకటే లిఫ్ట్ తో, నాగార్జున సాగర్ జలాశయం వెనుక భాగం నుండి 510 మీటర్ల వాటర్ లెవెల్ వద్ద నుంచే నీటిని ఎత్తిపోసే విధంగా ప్రాజెక్టును రూపకల్పన జరిగి, 2001లో లిఫ్ట్ స్కీము పనులు ప్రారంభమయ్యాయి. 2004లో పుట్టంగండి వద్ద పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఒక్కొక్క పంపు 600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగల సామర్థ్యంతో 18 మెగావాట్ల 4 పంపులను నిర్మించడంతో నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభమయ్యింది. నల్లగొండ జిల్లా రాజకీయ నాయకుడు కీ.శే. ఎలిమినేటి మాధవ రెడ్డి పేరుమీదుగా ఈ ప్రాజెక్టు ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుగా పేరు మార్చడం జరిగింది.

ఎస్ ఎల్ బీసీ సొరంగ మార్గం పూర్తయితే ప్రాజెక్ట్ సామర్థ్యం

ఎత్తిపోసే మొత్తం నీటి పరిమాణం 30 టిఎంసిలు కాగా, ఒక్కొక్క పంపు డిశ్చార్జ్ సామర్థ్యం 600 క్యూసెక్కులతో 18 మెవా సామర్థ్యం కలిగిన 4 పంపులు ఉన్నాయి.పుట్టం గండి నుండి గురుత్వాకర్షణ శక్తి ద్వారా(గ్రావిటీ ద్వారా మోటార్లు అవసరం లేకుండా )1.5 టిఎంసిఎఫ్ నిల్వ సామర్థ్యంతోవున్న అక్కంపల్లి రిజర్వాయర్ కి నీటిని పంపించి, అక్కడినుండి హైదరాబాద్ వంటి ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తారు. నల్లగొండ జిల్లాలో 15 మండలాల్లోని 1,09,250 హెక్టార్లకు (2.70 లక్షల ఎకరాలు) సాగునీరు, ప్రాజెక్టు దారి పొడవున 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరును అందిస్తుంది.అదే విధంగా ఎస్ ఎల్ బి సి టన్నెల్ పూర్తతే నల్గొండ లోని ఉదయ సముద్రం ద్వారా మరో లక్ష పదివేల ఎకరాలకు సాగు నీటిని అందించనున్నారు.2006, సెప్టెంబరు 26న ఈ ప్రాజెక్టు జాతికి అంకితం చేయబడింది.అప్పటి నుండి రెండు సార్లు ప్రాజెక్ట్ ను రీ డిజైన్ చేసి ఎస్టిమేషన్ భారీగా పెంచారు.ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టులోని టన్నెల్ 1 పనులను 2022 ఏడాదిలో పూర్తిచేయాల్సి ఉండగా నిధుల లేమి,కాంట్రాక్టర్ ల అలసత్వం,పాలకుల నిర్లక్ష్యంతో పనులు నత్త నడకన సాగుతున్నాయి.ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిపి నిధులు కేటాయించి ప్రాజెక్ట్ పూర్తిచేయలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు..

# చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్,జులై21 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం 8వ వార్డులో రైతు రుణమాఫీ సంబరాలను చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గార్ల ఫ్లెక్సీలోని చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ లో భాగంగా ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, మాట ఇస్తే తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులు,పేద ప్రజలలు, అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు,వార్డ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ ,లందగిరి యాదయ్య,మండల నాయకులు లందగిరి భీమయ్య,ఉదరి వెంకటేష్ మహాజన్, ఆకుల యాదిరెడ్డి,దేశట్ల బిక్షం,రైతులు ఆకుల నర్సింహా రెడ్డి, గోపన బోయిన అంజయ్య,నూనె నారాయణ,పెద్దమేతరీ నరసింహ,కడుపు భాషయ్య,రాసాల ఐలయ్య, గోపన బోయిన నరసింహ,ఎర్ర వీరయ్య,దంతిక లింగస్వామి,బద్రి బాలరాజు,ఎర్ర శంకర్, గుండెబోయిన మహేష్,ఎర్ర స్వామి, పాశం లింగ స్వామి,ఎర్ర శ్రవణ్,బుర్రి లింగస్వామి, గోపనబోయిన పర్వతలు,ఎస్ కే కాశీమ్,ఎర్ర శ్రీధర్,ఎర్ర చింటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు కాళికామాత 12వ స" ఆషాడ మాసం బోనాల పండుగ



21 జూలై నకిరేకల్ ( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణం లోని సంతోష్ నగర్ లోని స్వయంభుగా వెలసిన శ్రీ కాళికా మాత దేవస్థానం నందు ఆషాడ మాస బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు ఈ కార్యక్రమం కు తొలి బోనము పోరెడ్ల శివ ఇంటి నుండి బయలుదేరి ఇంటింటా చేసిన బోనాలతో కలిసి కోలాటము నృత్యాలు చేసుకుంటూ అమ్మవారికి సమర్పించుకోవడం జరిగినది గురు పౌర్ణమి సందర్భంగా నకరికల్ పట్టణంలోని సాయిబాబా టెంపుల్ లో జరిగిన పూజా కార్యక్రమాలను ఘనంగా జరిపి అన్నదాన చేశారుఈ కార్యక్రమానికి నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ దైద రవీందర్ బోళ్ల వెంకట్ రెడ్డి మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి వేమవరపు నరసింహ ఎల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వేమవరపు ప్రవీణ్ కంప సాగర శ్రీను పోతుల రాజేష్ పోతుల రాకేష్ రాజు మరియు పట్టణంలోని ప్రముఖులు దేవస్థాన కమిటీ భారీ సంఖ్యలో జనాలు హాజరై విజయవంతం చేశారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ తెలంగాణాలో నిరుద్యోగం పెరిగిందని బిజెపి మాట్లాడటం హాస్యాస్పదం




-ప్రభుత్వ సంస్థలను బిజెపి అమ్ముకోవడం దుర్మార్గం

ఎమ్మెల్యేల కొనుగోలు సంస్కృతి మంచిది కాదు

కెసిఆర్ చేసిన తప్పులు రేవంత్ రెడ్డి చేస్తే అదే దుస్థితి రాక తప్పదు

జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

సిపిఐ మండల నిర్మాణ మహాసభలో నెల్లికంటి సత్యం

మిర్యాలగూడ ప్రతినిధి జులై 21 (నిజం చెపుతాం)

దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తూ లక్షలాదిమంది ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో సిపిఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ రంగానికి వత్తాసు పలుకుతూ లక్షలాదిమంది కుటుంబాలను రోడ్డుపాలు చేశారని ఎద్దేవా చేశారు. కానీ ఆ విషయాన్ని విస్మరించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలో నిరుద్యోగం పెరిగిందని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని మాట్లాడడం ఆయన వివేకానికే వదిలిపెడుతున్నామన్నారు. గత 10 సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కేవలం కాలేశ్వరం ప్రాజెక్టును చూపెట్టి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టి అభాసు పాలయ్యాదని, అలాంటి తప్పులే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి చేయకుండా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు సంస్కృతి మంచిది కాదని, పశువుల సంత మాదిరిగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం భవిష్యత్ తరాలకు మంచిది కాదని, ప్రజాస్వామ్యానికి ఇది గొడ్డలి పెట్టు అని హితవు పలికారు. మహిళా బిల్లు అమలుకు కృషి చేయడంతో పాటు కుల గణన రిజర్వేషన్ చేపట్టాలన్నారు. నల్గొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నారని వారు పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి టన్నెల్, చర్లగూడెం రిజర్వాయర్ లిఫ్ట్ లను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఉపయోగపడే అంశాలపై చర్చలు జరపడంతో పాటు ఇండ్ల స్థలాల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ సయీద్, ఏఐటీయూసీ నాయకురాలు బంటు రాజేశ్వరి, దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్.కె షమీం, రేణుక, రహిమ, సుజాత, రామలింగం, యాదగిరి, భిక్షం, వల్లంపట్ల శ్యామ్ తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నారాయణ ప్రవీణ్ రెడ్డి

పెన్ పహాడ్ జులై 21 నిజం చెపుతాం:

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిజం న్యూస్ తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఇస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి ఏకకాలంలోనే రైతులకు రుణమాఫీ అందిస్తుందని అన్నారు సంక్షేమాన్ని విస్మరించకుండా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమలు చేస్తున్నారని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఆరు గ్యారెంటీలను వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి ద్వారా మాత్రమే ప్రజలు గుర్తుంచుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 62 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారని ప్రభుత్వం రెండు వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. గ్యాస్ ద్వారా 168 కోట్లు ఖర్చు చేసిందని గృహజ్యోతికి 640 కోట్లు వేసించినట్లు తెలిపారు.

## పట్టణంలో భారీగా గంజాయి అమ్మకాలు -కొనుగోలు .



100 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకుని పోలీసులు.

హుజూర్నగర్ సీఐ చరమందరాజు ముందు ప్రవేశపెట్టిన.

నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్.

నేరేడు చర్ల 21( నిజం చెపుతాం న్యూస్)బీ

నేరేడుచర్ల ఎస్సైరవీంద్రనాయక్ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో నిన్న రాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా నేరేడుచర్ల ప్రభుత్వ వైద్యశాల రోడ్ లో ఉన్న మల్లికార్జున రైస్ మిల్లు వెనుక భాగంలో ఉన్న వెంచర్లో ఐదుగురు వ్యక్తులు గంజాయి అమ్మేవారు మరియు కొనేవారు అక్కడ ఉండగా నమ్మదగిన సమాచారం ప్రకారం నిన్న రాత్రి కస్టడీలోకి తీసుకొని ఈరోజు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లోహుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందారాజు , ఎస్.ఐ .రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయిదారులను రిమాండ్ కి తరలించనైనది వారి దగ్గర నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకుని మొబైల్ ను స్వాధీనపరచుకొని కేసుదర్యాప్తు చేపట్టనైనది.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ఎ.ఎస్ఐ .సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఓరుగంటి శ్రీనివాస్ నియామకం



తుంగతుర్తి ప్రతినిధి జులై 21 నిజం చెపుతాం

డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు యూనియన్ జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్, రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్ ను నియమిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కృష్ణారెడ్డికి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విషయంలో ముందుండి పాత్రికేయుల సమస్యలపై పోరాడుతానని, యూనియన్ మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయినా సందర్భంగా తుంగతుర్తి మండల డీజే ఎఫ్ సభ్యులు, సహచర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



సూర్యాపేట్ జులై 21 నిజం చెపుతా %శీ% న్యూస్:::::

వ్యాసమహర్షి జన్మదిన పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుండి భక్తులు సాయిబాబాను దర్శనం చేసుకొని ముడుపులు చెల్లించారు. ఈ సందర్భంగా మందిర అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ గంగాధర్ శర్మలు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అభిషేకం తో పాటు అష్టోత్తర నామావళి సామూహిక సత్య వ్రతములు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు కర్నాటి రవికుమార్ ప్రధాన కార్యదర్శి మన్యం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, ధర్మకర్తలు పెద్దిరెడ్డి రాజా కాప్రేకర్ శంకర్లాల్ చలువాది రామారావు గజ్జల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్




సూర్యాపేట జూలై 21 నిజం చెపుతా%శీ% న్యూస్ :

మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి

ఎప్పుడూ జనం మధ్యలో ఉండే నాయకుడు దామన్న.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డిలి

సూర్యాపేట ప్రజలు అంటే ఏనలేని ప్రేమ, చెప్పింది చేస్తాడు...

కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్లి

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నామని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న 44వవార్డు కొత్త బస్టాండ్ వద్ద 5 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ కాలువను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ కార్యాక్రమాన్ని చేపట్టానని,ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతున్నదని న్నారు. స్థానికులతో కలియ తిరిగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం కాకుండా అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి మాట్లాడుచూ గతంలో నాయకులు ఎన్నికల సమయంలోనే పట్టణాలకు వస్తే దామన్న మాత్రం నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అర్హులకు అందించడమే లక్ష్యంగా దామన్న పని చేస్తున్నాడని అన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ కోరిన వెంటనే తన వార్డులో ఉన్న డ్రైనేజీ కాల్వ కట్టించి స్లాబ్ వేపించి 4 సంవత్సరాలనుండి ఉన్న సమస్య ను పరిష్కరించి నందుకు ప్రజల తరుపున దామన్న కు ధన్యవాదాలు తెలిపారు...ఇట్టి కార్యక్రమంలో ,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్ లు బైరు, శైలేందర్, కుంభ%శీ% రాజేందర్, ఆనంతుల యాదగిరి,చిరివెళ్ల శభరీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఎన్నికల హామీలను పారదర్శకంగా అర్హులకు అందించాలి....




సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ లిలిలి

సూర్యాపేట్ జూలై 21 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

దేశంలో, రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వాలు ఎన్నికల హామీలు పారదర్శకంగా నిజమైన పేదలకు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయం, ధర్మ బిక్షం భవన్లో సూర్యాపేట పట్టణ విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తుల కొమ్ముకాసే విధానాన్ని మానుకొని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలకు అందించాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని లేని పక్షంలో అనేకమంది పేద ప్రజలు నష్టపోతారని గుర్తు చేశారు. పట్టణంలో బలమైన ప్రజాసంఘాలను నిర్మించుకొని పట్టణ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి పార్టీని బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు మూడో తేదీన జరిగే జిల్లా నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దీకొండ శీను, గుగులోతు రాజారామ్, నేలపట్ల చిన్న సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, పెంద్ర కృష్ణ, తాళ్ల సైదులు, పున్నం రమేష్, నాగరాజు, వాడపల్లి గోపి, సా రెడ్డి వెంకట్ రెడ్డి, కొత్వాల్ సురేందర్,హరి,శేఖర్,కప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణంలోని శ్రీసాయి బాబా దేవస్థానం





సూర్యాపేట జూలై 21 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

వారి అన్నదాన కార్యక్రమం పాల్గొన్న మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి గారు

## దామన్న మార్నింగ్ వాక్ షెడ్యూల్..

సూర్యాపేట జిల్లా 21 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

రేపు అనగా ది.22.07.2024 సోమవారం రోజున ఉదయం 7.00 గంటలకు సూర్యాపేట పట్టణంలోని 20,21,36 వార్డులో ఈశ్వర్ మూవీ మహల్ థియేటర్ వద్ద ఉన్నటువంటి పుల్లారెడ్డి బ్రిడ్జి ను పరిశీలించి అక్కడి నుండి 7,22 వార్డులో స్థానిక ప్రజలతో మాట్లాడి అక్కడ ఉన్నటువంటి సమస్యలకు పరిష్కారం బిలాల్ మసీదు వద్ద నుండి ఎస్సి స్మశాన వాటిక పరిశీలనకావున,వార్డు కౌన్సిలర్లు,వార్డు భాద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనగలరు.మీడియా సెల్,నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ,సూర్యాపేట.

## రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నపర్తి జ్ఞాన సుందర్

తుంగతుర్తి ప్రతినిధి జులై 21 నిజం చెపుతాం

గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పులు చేసింది. నాటి ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం వలన నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం లో ఉన్నది. అయినప్పటికీ ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసిన చరిత్ర భారతదేశ దేశంలో కేంద్ర ప్రభుత్వం గానీ ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదు . 2014లో లక్షరూపాయలు రుణ మాఫీ ప్రకటించిన కెసిఆర్ 25 వేల చోప్పున నాలుగు దఫాలుగా ఇవ్వడం జరిగింది. దీని వలన రైతులకు వడ్డీలు కట్టడానికి సరిపోయింది. కానీ రెండు లక్షల రుణ మాఫీ చేయడం వలన ప్రభుత్వం పై 31వేల కోట్ల భారం పడుతుంది. భారమైన బాధ్యత తీసుకుని రుణ చేయడం చరిత్రలో నిలిచిపోతుంది. మరో 20 సంవత్సరాలు రెండు లక్షల రుణ మాఫీ గురించి చర్చించడం ఖాయం.

రేషన్ కార్డులు ఉన్న లేకున్నా రుణ మాఫీ జరుగుతుందని ముఖ్యమంత్రి మంత్రి ప్రకటించారు.2018 లో కెసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయల ప్రకటించినది. కెసిఆర్ ప్రభుత్వం లో అందరి రైతులకు రుణమాఫీ అందలేదు . నాటి ప్రభుత్వం లో అందని రైతుల కూడూ సుమారుగా రూ 8,751 వేల కోట్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అందిస్తుంది.రైతు భరోసా పై కూడా అసెంబ్లీ లో చర్చించి నిర్ణయం తీసుకని అవికూడా చెల్లించడం జరుగుతుంది.ఆరోగ్యం శ్రీ 10 లక్షల వరకు పెంచడం జరిగింది.ఉచిత బస్ సౌకర్యం,500 వరకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి రెండు వందల యూనిట్ కరెంట్ మాఫీ ఆరు గ్యారెంటీలను మాఫీ చేశామని చెప్పుటకు సంతోషంగా ఉంది. రైతుల మహిళలు ప్రజల ఆశీర్వాదం తో 2029 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖాయం.రైతులకు రుణ మాఫీ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే 62814 92368 నెంబర్ ఫోన్ చేయండి.కాంగ్రెస్ పార్టీ నాయకులరా. ఎన్నికల వేల ఓటర్లు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగినాము ఇపుడు ఇంటింటికీ వెళ్లి రైతు రుణ మాఫీ గురించి చెప్పాలని గౌరవ ముఖ్యమంత్రి కోరారు. కాబట్టి ప్రతి గ్రామంలో రైతులు స్వయంగా రుణ మాఫీ సంబరాలు చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగమ్మ, కమల ,పట్టు శ్రీనివాస్ తదితర రైతులు పాల్గొన్నారు..

## పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పోటీగా నిలిచింది బిజెపి ఒక్కటే



హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా శ్రీలత రెడ్డి

గరిడేపల్లి జులై 21( నిజం చెపుతాం)

భారతీయ జనతా పార్టీ గరిడేపల్లి మండల ముఖ్య కార్యకర్తతల సమావేశం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి ఆదేశము ప్రకారము హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి చల్ల శ్రీలతరెడ్డి గరిడేపల్లి స్థానిక బిజెపి కార్యాలయంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆదివారం రోజు జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీలతరెడ్డి మాట్లాడుతు, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణాలో 17 సీట్లకు గాను 8 సీట్లను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సరి సమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గం సెల్యూట్ చేస్తుంది అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దాదాపుగా సమానంగా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గరిడేపల్లి మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, జిల్లా నాయకులు పోకల వేంకటేశ్వర్లు, మేకల వేంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జెనిగల శ్రీనివాస్ గౌడ్, యెడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి, పోలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, నర్సింగ్ నాగసైదులు, చిత్తలూరి సోమయ్య, సుందరి రమేష్, ఆనంతు గురవయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు బత్తిని సందీప్, రాజ్ నాయక్, సాగర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి రెగ్యులర్ చేయాలి




సూర్యాపేట జులై 21. నిజం చెపుతా%శీ% న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులను, కార్మికులను బడ్జెట్ సమావేశాల సమయంలో క్రమబద్దీకరణ చేయాలని తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ యం. రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా యం. రాంబాబు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్నారని, గత ప్రభుత్వకాలంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పలు మార్లు విజ్ఞప్తులు, అందోళనలు పెడరేషన్ నిర్వహించి నట్లు, కాని ప్రభుత్వం వారి సమస్య ను పరిష్కారం చేయలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందని వెయ్యి కండ్లతో ఉద్యోగులు, కార్మికులు ఎదురు చూస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా కాలయాపన చేయకుండా, వారిని రెగ్యులర్ చేయాలని అన్నారు. కాంట్రాక్టర్లు ఔట్ సోర్సింగ్ కార్మికులకు భవిష్య నిధి కి తమ వాటా చెల్లించటం లో పారదర్శకత పాటించటం లేదన్నారు. తమ సమస్యల పరిష్కారం కొరకు ఐక్యం కావాలని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు,కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశం లో సీఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మా ది వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా కన్వీనర్ సిహెచ్. యాకలక్ష్మి, యం. శేఖర్, సాయికుమార్, నాగరాజు, గిరిబాబు, పద్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తెలంగాణ శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు స్వెటర్లు, పండ్లు బ్రెడ్లు పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 21(నిజం చెపుతాం)

తెలంగాణ శ్రీ సత్య సాయి సేవ సంస్థలు దీన జన సేవా ఆధ్వర్యంలో ఆదివారం రోజు భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గురు పౌర్ణమిని పురస్కరించుకొని అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు నూలు వస్త్రాలు (స్వెటర్లు),గర్భిణీ స్త్రీలకు,రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి శ్రీ సత్య సాయి సేవ సంస్థలు జిల్లా అధ్యక్షులు చింత లక్ష్మయ్య,జిల్లా సమితి సమావేశకర్త (కన్వీనర్) సోమ కృష్ణమూర్తి,జిల్లా యూత్ సమన్వయ కర్త టి.విజయ్ కుమార్,జిల్లా మహిళా యువ సమన్వయకర్త ఎ.రమ్య, వీరారెడ్డిపల్లి కన్వీనర్ నరసింహారెడ్డి,రమేష్, విఠల్,సమితి యువ సమన్వయకర్త పెంట. బాలరాజు,జస్వంత్, కైలాసం,బద్రి నరసింహులు ఎం.వెంకటేశం తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ షాక్ గుర్రై పాడి గేదె మృతి



రాజాపేట,జూలై 21(నిజంచెపుతాం)

రాజపేట మండలం చల్లూరు గ్రామంలో మహిళ రైతు గంగు సుమతికి చెందిన పాడి గేదే వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్ కు గుర్రై శనివారం మృతి చెందింది.సుమారు 1,20,000 రూపాయల విలువైన పాడి గేదే ప్రతిరోజు పది లీటర్లు పాలు ఇస్తుందని మహిళా రైతు చెప్పారు.విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడి గేదె మృతి చెందడంతో రైతు కుటుంబం పోషణ భారంగా కానుందని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని పలువురు తెలిపారు.

## ఉద్యమకారుల హామీలను అసెంబ్లీలో ప్రకటన చేయాలి



-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

వలిగొండ జూలై 21 (నిజం చెపుతాం)

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఈనెల 23 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉద్యమకారుల సమస్యలపై ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే చాంద్ మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ ఐటిపాముల పుష్ప జిల్లా నాయకులు మల్లం వెంకటేశం మంటి రమేష్ ఎక్కలదేవి శ్రీనివాస్ బందారపు రాములు శ్రీనివాసచారి మంటి లింగయ్య మంటి శంకర్ ఈతాప మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



రాజాపేట, జూలై 21( నిజం చెపుతాం)

రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పంచామృత అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, పూలమాలలతో అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 కళాశాలతో పంచామృతాలను భక్తులు స్వయంగా అభిషేకం చేశారు.. కార్యక్రమానికి బెజుగం రాజేశ్వర్, రాధిక, నంగునూరు రాజేశ్వర్, నంగునూరు సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల రమేష్, స్వప్న, గంగిశెట్టి శివశంకర్ రాజు, గౌటే కృష్ణ,సందిల బాలరాజు, బెజుగం చంద్రశేఖర్, నమిలె కేదారి,నర్సమ్మ,తిప్పారం కనకయ్య, సట్టు తిరుమలేష్ రజనీ, రేగు సిద్దులు దంపతులు,చందా రమేష్ పాముకుంట (హైస్కూల్ హెడ్ మాస్టర్)సునీత,మీస వెంకటేష్ (సూర్య విలేకరి )పద్మ, డాక్టర్ చిన్నం చంద్ర శేఖర్ శ్రీదేవి,ఎర్ర సృజన్ శిరీష, మాశెట్టి శ్రీనివాసులు శోభారాణి, పబోజు రాధమ్మ, గౌటె లక్ష్మణ్ పద్మ, ఎక్కల దేవి ఉమేష్ పద్మజ రచ్చ కేశవులు, ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి, తదితరులు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో నమిల మహేందర్ గౌడ్, మార్త జగదీశ్వర్, నాల్ల శేఖర్ బుడమ సత్యనారాయణ, డాక్టర్ బోగా జ్ఞానేందర్ భక్తులు మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవస్థానంలో 19వ వార్షిక బోనాలోత్సవం



చౌటుప్పల్,జులై21 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామం జాతీయ రహదారి 65 పై నెలకొన్న శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవస్థానంలో ఆదివారం19వ వార్షిక బోనాలోత్సవంలో భాగంగా రెండవ రోజు చండీ హెూమము యజ్ఞకులచే ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కార్యనిర్వాహన అధికారి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు దేవస్థానం తరపున మంగళ వాయిద్యాలచే అమ్మవారికి బోనాలు సమర్పించారు.తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు.ఈ బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికీ కామిశెట్టి విజయ్ కుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ సేవా రథోత్సవం,వివిధ కళాకారులచే ఘనంగా నిర్వహించామని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి, బుర్ర స్వామి గౌడ్, ముదిగొండ రమేష్,గుండు శ్రీహరి గౌడ్,చిట్టెంపల్లి జంగయ్య,ఈడుదుల విజయ్,గంగాధర్ గణేష్,అత్తాపురం అంజిరెడ్డి,ఎలివర్తి రవీందర్,కంచర్ల ప్రవీణ్ రెడ్డి,బాలగోని శ్రీకాంత్, నాయకులు మాజీ జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిన్నగోని అంజయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాసరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ఎలివర్తి యాదగిరి,ఓం ప్రకాష్,మరియు దాతలు అర్చక సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 21 నిజం చెపుతాం

నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 22న సోమవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట మేనేజర్ భరత్ కుమార్ తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్,బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఎగ్జిక్యూటివ్ కు నెలకు 18 వేల రూపాయలు,మేనేజర్ పోస్ట్ కు నెలకు 25 వేల రూపాయలు జీతం చెల్లిస్తారన్నారు.22 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి అర్హత గల అభ్యర్థులు సోమవారం(22/07/2024) తిరుమలగిరి మండల కేంద్రంలోని సరస్వతి డిగ్రీ కాలేజీలో ఉదయం 11 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు బయోడేటా,ఆధార్ కార్డ్,విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ,పాస్ ఫోటోతో హాజరు కావాలన్నారు.మరిన్ని వివరాలకు 9110549902,9966264936 నెంబర్లో సంప్రదించాలన్నారు.

## నారాయణపురం లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయాలి



పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఉప్పల ఆంజనేయులు,కార్యదర్శి గునిగంటి రాజు

సంస్థాన్ నారాయణపురం జులై 21 (నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపురంలో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయాలని నారాయణపురం పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఉప్పల ఆంజనేయులు,కార్యదర్శి గునిగంటి రాజు ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురంలో గతంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు అనుకోని పరిస్థితుల గురుకులం వేరే గ్రామానికి తరలించరని చెప్పారు.ప్రస్తుతం పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేసినట్లయితే నారాయణపురం చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని,ముఖ్యంగా గ్రామం అభివృద్ధి చెందుతుందని నారాయణపురంలో యువత గంజాయి,డ్రగ్స్,మద్యానికి బానిసలై ఉన్నారని పోలీస్ బెటాలియన్ ఏర్పడినట్లయితే శాంతి భద్రతలు అదుపులో ఉండి యువత మంచి మార్గంలో వెళ్తారని తెలియజేశారు. ముఖ్యంగా గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామంలో ని ప్రజలకు జీవనోపాధి కలుగుతుందని,దీనివల్ల మునుగోడు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ పోలీస్ బెటాలియన్ ఏర్పడినట్లయితే ఈ భూమిని నమ్ముకొని 70 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటున్న నిరుపేద వ్యవసాయ కుటుంబాలకు నష్టం జరుగుతుందని నష్టపోయిన కుటుంబాలకు మరొక స్థానంలో భూమిని కేటాయించాలని వారికి జీవనోపాధిని కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.పర్యావరణ పరిరక్షణ కార్యదర్శి గునిగంటి రాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీ.ఆర్ 9 టివి సిఈఓ ను ఘనంగా సన్మానం చేసిన కొలనుపాక గ్రామస్తులు



ఆలేరు జులై 21 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలోని తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి, మోత్కూరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, శ్రీ సాయి బాబా మందిరం అధ్యక్షులు అంకం ఋషిందర్ కు ఆదివారం నాడు టిఆర్ 9 టీవీ సీఈఓ తూర్పు రమేష్,యాంకర్ నీరజ, టి ఆర్ 9 టీవీ ఆలేరు ప్రతినిధి భైరి విశ్వనాథం లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, వెంకటేష్, కృష్ణమూర్తి, కొండల్, డాక్టర్ రాజ మౌళి,బాలరాజు ,బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించిన చింతపల్లి ఎస్ ఐ బి.యాదయ్య..



చింతపల్లి. జూలై 21నిజం చెపుతాం.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చింతపల్లి మండల ఎస్ ఐ. బి యాదయ్య చేతుల మీదుగా ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ బి.యాదయ్య ఫోటోగ్రాఫర్లను వీడియో గ్రాఫర్లను ఉద్దేశించి వారు మాట్లాడారు. సమాజానికి వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తులను ఫోటోగ్రాఫర్స్ ఒక కంట కనిపెట్టాలని, మీరు తీసే ఒక చిన్న ఫోటో ఆధారమే మాకు నేర నిరూపణకు ఆదరమవుతుందన్నారు. ముఖ్యంగా మన చింతపల్లి మండలం లో హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై ఎన్నో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుంటాయని, అలాంటి సమయంలో ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు, అందుబాటులో ఉండి తమ సమాచారం అందించినట్లయితే జరగబోయే ప్రమాదాలను అరికట్టేందుకు మేం సిద్ధంగా ఉంటామన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేసినట్లయితే రోడ్డుపై జరిగే పలు ప్రమాదాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరం ముందుకు వెళ్దాం అన్నారు. ముఖ్యంగా గుట్కా, పాన్ పరాక్, నిషేధిత డ్రగ్స్ లాంటి వాటిపై ఎప్పటికప్పుడు మీకు తెలిసిన సమాచారం నాకు అందివ్వాలి వారు సూచించారు. చింతపల్లి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం కోసం మీ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు ఫోటోగ్రాఫర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులువెలుగు శ్రీను, ప్రధాన కార్యదర్శి బోడ రాజు, కోశాధికారి నల్ల శంకర్, ఉపాధ్యక్షులు, మస్కు గిరి, గౌరవ అధ్యక్షులు నర్సింగ్ కృష్ణ గౌడ్, సుధాకర్, శ్రీశైలం, మహేష్, రమేష్, నయీమ్, శివ,, శ్రీశైలం, కిరణ్, విష్ణు, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



- జిల్లా కార్యదర్శి చెన్న మోని రాములు

చింతపల్లి. జూలై 21 నిజం చెపుతాం.

త్వరలో జరగబోయే స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో నియోజకవర్గంలో గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు కార్యోన్ముఖులు కావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు పేర్కొన్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక మండల శాఖ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని వారు వ్యాఖ్యానించారు. అదే రీతిలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాల్లో కూడా దేవరకొండ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు ఉత్సాహవంతమైన యువకులు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక ఓట్లు సంపాదించిన మండలంలోని వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులను జిల్లా కార్యదర్శి చెన్న మోని రాములు, భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బిజెపి మండల శాఖ అధ్యక్షులు చివర్ల రమేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రా నగేష్ గుప్తా, బిజెపి జిల్లా నాయకులు కురంపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఓ బి సి మోర్చా కార్యదర్శి, కోశాధికారి వెన్నం శేఖర్, జిల్లా నాయకులు సందుపట్ల రాజేష్ సాగర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, మండల ప్రధాన కార్యదర్శులు, కట్ట సైదులు, బొడ్డు మహేష్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ గొడ్డటి మధు, వనం శేషు మండల ఉపాధ్యక్షులు గొట్టె పర్వతాలు, గొడుగు శ్రీనివాస్యాదవ్, కట్ట జంగయ్య, పల్లపు శ్రీనివాస్, జక్కుల రమేష్, శిరమోని రాజు, దుగ్యాల సంతోష్, కుందేల శ్రీశైలం, ఆదినారాయణ, సాయి లింగం శివ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిలుకూరులో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు...



కోదాడ, జూలై 21(నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని చిలుకూరు గ్రామంలో కట్ట కమ్మ గూడెం రోడ్డులో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని సాయిబాబా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబా కి ఉదయం ఓంకారం సుప్రభాతం నగర సంకీర్తన స్వామి వారి కి అభిషేకము ప్రత్యేక పూజలు ,పల్లకి సేవ నిర్వహించి వివిధ పూలమాలలతో అలంకరించి ఘనంగా హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ఆషాడం శుద్ధ పౌర్ణమి నాడు వచ్చే గురు పౌర్ణమి వేడుకలు చిలుకూరు దేవాలయాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు . ప్రత్యేక పూజల అనంతరం సాయిబాబా కమిటీ నిర్వాహకులు స్వామి వెంకటేశ్వరరావు దంపతులు, కట్టెకోల నరసింహారావు దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, కట్టెకోల చంద్రయ్య, చేపూరి గోపయ్య, కొడారు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రైతు బీమా కి 2024 పాలసీ సంవత్సరానికి కొత్తగా రైతులు అందరూ దరఖాస్తు చేసుకోవాలి

కొత్తగా పొలం పట్టా చెసుకున్న రైతులకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

గతంలో రైతు బీమా చేయని వారు కూడా ఇప్పుడు చేసుకోవచ్చు.

మండల వ్యవసాయ శాఖ అధికారి" జావీద్ "తెలిపారు.

నేరేడు చర్ల 21 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు బీమాను చెసుకోవాలని కొత్తగాపాస్ బుక్కులు వచ్చినవారు గతంలో చేయని వారందరూ రైతు బీమా చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు.

1. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే నిర్వహించబడుతున్న రైతు బీమా కార్యక్రమానికి 2024 పాలసీ సంవత్సరానికి సంబంధించి దరఖాస్తులను రైతులు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి2. జూన్ 28 2024 తేదీ వరకు కొత్తగా వచ్చిన పట్టా పాస్ పుస్తకం రైతులు మరియు పట్టా పాస్ పుస్తకం ఉండి ఇది వరకు నమోదు చేసుకొని రైతులు మీ యొక్క 1. పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ 2.ఆధార్ కార్డు 3.నామిని ఆధార్ కార్డు జిరాక్స్ 4.దరఖాస్తు ఫారం నింపి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గల సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు జులై 28 తారీకు లోపల ఇవ్వవలెను ఇచ్చినట్లయితే మీ దరఖాస్తును వెరిఫై చేసి ఆన్లైన్ చేయడం జరుగుతుంది చివరి తేదీ నాడు దరఖాస్తు ఇచ్చినట్లయితే వెరిఫై చేసుకోవడం కష్టం అవుతుంది కావున రైతులందరూ కూడా జులై 28 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి

3. ఇదివరకు రైతు బీమా కు దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం అవసరం లేదు. 4. ఈ పథకానికి ఆధార్ కార్డు లో గల వయస్సు ప్రకారం 18 నుండి 59 సంవత్సరాల గల రైతులు అర్హులు 5. ఆధార్ కార్డులో ఆగస్టు 14- 1965 నుండి ఆగస్టు 14 -2006 పుట్టిన తేదీ ఉన్న రైతులు మాత్రమే అర్హులు 6. కావున రైతే స్వయంగా వచ్చి తన దరఖాస్తును వ్యవసాయ అధికారుల ముందు సంతకం పెట్టి ఇవ్వవలెను. 7. నామినీ గా పెట్టుకునే వాళ్ళ ఆధార్ కార్డు మరియు వారి యొక్క ఫోన్ నెంబర్లు అదేవిధంగా పట్టాదారునికి నామిని కి మధ్య గల సంబంధాన్ని క్లుప్తంగా దరఖాస్తు రాయవలెను. వ్యవసాయ శాఖ కార్యాలయం తరఫున తెలియజేయడం ఏమనగా మీ ద్వారా రైతుల అందరికీ తెలియపరచాలని విజ్ఞప్తి. సకాలంలో రైతులు వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సింది గా మండల వ్యవసాయ అధికారి జావీద్ తెలిపారు.

## బాబా ఆలయానికి పోటెత్తిన భక్తులు



నల్లబండగూడెం లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.

కోదాడ, జూలై 21 (నిజం చెపుతాం)

కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో గల సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీపీ మల్లెల. రాణి బ్రహ్మయ్య, జడ్పీటిసి కృష్ణకుమారి ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామివారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లపాటి. నరసింహారావు చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముంద్రా. రంగారావు, ఏదులాపురం. శ్రీనివాసరావు, ముంద్ర. రమేష్, శరభేశ్వరరావు, నారాయణ, సుందర్ రావు బొల్లు. రాంబాబు, ఆదినారాయణ, ఆలేటి. రాంబాబు,ముంద్రా. శ్రీను, గోపయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.......

## నేరేడుచర్ల మండలం ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ ఎంపిక.



నూతనఅధ్యక్షుడిగా పంగా బుచ్చిబాబు ఏకగ్రీవం .

నేరేడుచర్ల 21 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం లో ఈరోజు జరిగిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా పంగ బుచ్చిబాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా చందమల్ల చరణ్ కోశాధికారిగా మచ్చ సునీల్ ఉపాధ్యక్షులుగా రాపోలు సురేష్ సందీప్ వర్మ ని ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సలహా దారుడు ఉద్దోజు శ్రీనివాసచారి . మండల గౌరవ అధ్యక్షులు చందమల శ్రీరాములు మాజీ అధ్యక్షుడు బాలస్వామి సైదులు మచ్చ రవి ఇంజమూరివెంకటేశ్వర్లు నరసింహ చారి సీనియర్ ఫోటోగ్రాఫర్లు వి గణేష్ గౌస్ ఆర్కే రాజేష్ సందీప్ మధు శంకర్ కిషోర్ తరుణ్ తేజ తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి జులై 21 నిజం చెపుతాం

గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని దేవుని గుడి తండా వద్ద గల సాయిబాబా మందిరంలో ఆలయ ధర్మకర్త గుగులోత్ బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రామాచార్యులు భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వీధుల గుండా పాటలు పాడుతూ మహిళా భక్తులు ప్రత్యేకంగా చప్పట్లు, పల్లకి సేవలో పాల్గొని అనంతరం, అన్నదాన కార్యక్రమ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఏడుకొండలు, సాయిబాబా భక్తులు గిరి టైలర్స్, కోదాటి విక్రమ్ దంపతులు, డాక్టర్ యోగానంద చారి, బండారు దయాకర్, ఓరుగంటి సత్యనారాయణ, గాజుల మహేందర్ ,యాదగిరి పోలవరపు సరస్వతి బండారు విజయ తల్లాడ పద్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు.



ఆలయ అర్చకులు రాచకొండ రాము కోటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో .

సాయిబాబా ఆలయ పూజారి శివయ్యగారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేరేడు చర్ల జులై 21 (నిజం చెపుతాం న్యూస్):గురు పౌర్ణమి సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిది సాయిబాబా మందిరంలో ఆలయ ధర్మకర్త రాచకొండరామకోటేశ్వరవు దంపతులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివయ్య గారు భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సోమప్ప దేవస్థాన మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో, అన్నదాన కార్యక్రమంఘనంగానిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ రామ కోటేశ్వరరావు కొణతం సీతారాం రెడ్డి నాగండ్ల శ్రీధర్ చౌదరి కర్రి వెంకట సూర్యనారాయణ రెడ్డి రాచకొండ శ్రీనివాసరావు ఓరుగంట శ్రీను రాచకొండ శ్రీను గజవెల్లి వెంకటేశ్వర్లు రామావత్ పాండు నాయక్ గజ్జల కోటేశ్వరరావు కురివెళ్ల ప్రసాద్ రావు లక్ష్మీనారాయణ సాయిబాబా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆజాద్ నగర్ సాయిబాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



కోదాడ, జూలై 21 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ లో గల సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి బాబాను పల్లకిలో ఊరేగిస్తూ స్వామి వారి కీర్తనలతో ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కన్వీనర్ ఎం. యోగానంద రావు, పెద్దలు నాగు బండి శ్రీనివాసరావు, కుమ్మర కుంట్ల వెంకటేశ్వర్లు, ఎన్. కృష్ణమూర్తి, యూత్ సభ్యులు సహకారంతో జి. కోటేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## తమ్మర షిరిడి సాయిబాబా మందిరం లో గురు పౌర్ణమి వేడుకలు

కోదాడ,జులై 21 (నిజం చెపుతాం) కోదాడ పట్టణ పరిధిలో గల తమ్మర బండ పాలెం గ్రామంలో షిరిడి సాయిబాబా మందిరం నందు శ్రీ షిరిడి సాయిబాబా సేవాశ్రమము లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కమతం రాము, కమతం కీర్తన, ట్రస్టు సభ్యులు కమతం వెంకటేశ్వరరావు కమతం లక్ష్మి, మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి



సూర్యాపేట్ జులై 21 నిజం చెపుతా%శీ% న్యూస్ :::

పట్టాదార్ పాస్ పుస్తకం స్థానంలో పహణీ లపై రుణాలు తీసుకుని రైతులకు వర్తింపజేయాలి. 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రుణమాఫీ చేయాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సూర్యాపేట:- రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపు కి ఆహార భద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీ కి అర్హత కోల్పోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని,ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. %ళి21/07, 18:31ౌ ాఖ్ు ాఖ్ు ఘుఎమ్ఖుఎబ ాతీజ్%: రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీ కి అర్హత కోల్పోతారని అన్నారు.

## జనసేన కార్యకర్తకి ఇన్సూరెన్స్ మొత్తం అందజేసిన జనసేన నాయకులు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)జులై 21....నిజం చెపుతాం న్యూస్..బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామానికి చెందిన జనసేనపార్టీ క్రియా శీలక కార్యకర్త అమజాల పశువులయ్య (రాజు )ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలు పాలయారు. దానితో జనసేన పార్టీ తరపున ఇన్సూరెన్స్ కింద 30వేల రూపాయలను అనపర్తి నియోజకవర్గ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, సమన్వయ కర్త రావాడ నాగు, గ్రామ జనసేన అధ్యక్షుడు కొక్కిరిమెట్ల నరసింహరాజు అందజేసారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వీర్రాఘవులు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

## వర్షాల నేపద్యంలో జిల్లాలో కలెక్టర్ పర్యటన



పాలకొండ/ పార్వతీపురం, జూలై 21 ( నిజం చెపుతాం ప్రతినిధి) : వర్షాల నేపద్యంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ క్షేత్ర స్థాయిలో ఆదివారం ప్రత్యేకంగా పర్యటించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడమే కాకుండా అన్ని శాఖలు తమ పరిధిలో అవసరం మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో భాగంగా ఆదివారం పాలకొండ డివిజన్ పరిధిలో నాగావళి నది ప్రవాహాన్ని పరిశీలించారు. వర్షాలు అధికంగా కురిస్తే వివిధ రకాల వ్యాధులు భారిన ప్రజలు పడే అవకాశాలు ఉండటంతో ఆసుపత్రులలో సేవలు పరిస్థితిని పరిశీలించారు. నాగావళిలో ప్రవాహం సాధారణ స్థాయిలో ఉందని అయితే ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైతే ప్రజలను అప్రమత్తం చేయాలని రెవిన్యూ అధికారులను సూచించారు. కాలానుగుణంగా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్న దృష్ట్యా వైద్య విభాగం పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని అన్నారు. పాలకొండ ఏరియా ఆసుపత్రి, అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యులు, చికిత్స పొందుతున్న వారితో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలు పట్ల ఆరా తీశారు. వచ్చే ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వర్షా కాలంలో పాము కాటు వంటి అంశాలు పలు చోట్ల సంభవిస్తాయని వాటికి తక్షణం చికిత్స చేయాలని ఆయన అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు పడకలు సాధ్యమైనంత మేర ఏర్పాటు చేయాలని, మందులు సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలని సూచించారు. హైరిస్క్ కేసులను గుర్తించి తగిన సూచనలు, సలహాలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రసవాలు జరగాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నాయని, వైద్య నిపుణులు ఉన్నారని వారి సేవలతో ప్రసవాలు పెంచాలని అన్నారు. ఇతర ఆసుపత్రులకు రిఫరల్ కేసులు తగ్గించాలని సూచించారు. ఏరియా ఆసుపత్రి పై ఎక్కువ భారం పడకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సేవలు బలోపేతం చేయాలని మంచి సేవలు అందించడం వలన ఇది సాధ్యపడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యతను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి వి రమణ, ప్రోగ్రాం అధికారి ఎం వినోద్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో 90వ నిత్యావసర వితరణ




వినుకొండ రూరల్ జూలై 21(నిజం చెపుతాం) బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జి.వి. మాధవరావు ఆధ్వర్యములో ఆదివారం వారి కార్యాలయములో 10 నిరుపేద బ్రాహ్మణ కుటుంబములకు బియ్యం,నూతన వస్త్రములు బహూకరణ చేశారు. ఈ మాసంలో దాతలు చింతలచెర్వు రాఘవేంద్ర రావు, పుట్టంరాజు నారాయణ రావు, శ్రీనివాసుని శ్రవణ్ కుమార్, దేవులపల్లి విశ్వనాధ శాస్త్రి, అనఘా గోపాల క్రిష్ణ మూర్తి, అప్పరాజు రామకృష్ణ, అక్కి రాజు శశికళ(హైదరాబాద్ ) రెండు కుటుంబ ములకు , చింతలపూడి భద్రయ్య, మతుకు మల్లి మురళీధర్ ,అనఘా సుబ్బారావు, చింతలపూడి హరనాథ్ బాబు(గుంటూరు ) సహాయ సహకారములతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినుకొండ 5 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి పోలూరి అంజలి దేవి, సుబ్బారావుకు శాలువా, మెమంటో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం. వి. శర్మ, భువనగిరి సుబ్రహ్మణ్యం, ధూళిపాళ్ళ నాగేశ్వరావు, అత్యుతన సుబ్బారావు, దారా రామమూర్తి, గోపాలుని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీస్ రైడ్ ముగ్గురు అరెస్ట్ మిర్యాలగూడ రూరల్ పోలీస్

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 21 (నిజం చెపుతాం)

రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అవంతిపురం గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద గల ఖాళీ స్థలంలో కొంతమంది పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో యుక్తంగా రైడ్ నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుబడి చేసి వారి నుండి 1800 నగదు, 2 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయనైనది

## గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ యువజన మాజీ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం జులై 21 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపురం మండలం యువజన మాజీ అధ్యక్షులు అందె నరేష్ యాదవ్ సూచించారు.వాతావరణ శాఖ వారు ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పడంతో ప్రజలు ఇల్ల వద్దనే ఉండాలని వాగులు,వంకలు,కరెంటు స్తంభాల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.అదేవిధంగా వర్షాల పరంగా నీరు నిల్వ ఉండడంతో అధికంగా దోమలు,ఈగలు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.ఒకటి రెండు రోజులకు మించి జ్వరం వచ్చినట్టయితే హాస్పిటల్ కి వెళ్ళి పరీక్షలు చేయించుకోవాలని నిర్లక్ష్యం చేయకూడదని ఖచ్చితమైన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

పెన్ పహాడ్ జూలై 21 నిజం చెబుతాం:

రైతు బీమా కొత్త పాలసీ సంవత్సరం ఆగస్టు 14వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నందున రైతు బీమాకు సంబంధించి కొత్త అప్లికేషన్లు మండల పరిధిలో ఐదు క్లస్టర్లలో సోమవారం నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ తెలిపారు ఇంతకుముందు సంవత్సర లలో రైతు బీమా పథకంలో దరఖాస్తు చేసుకోని వారు జూన్ 28వ తేదీ 2024 వరకు డిజిటల్ సంతకం కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు రైతు బీమా అప్లికేషన్ ఫారంతో పాటు రైతు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, నామిని ఆధార్ కార్డు, జిరాక్సు జతపరిచి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని ఆయన మండల రైతులను కోరారు. దరఖాస్తు ఆధార్ కార్డులు 18 సంవత్సరముల నుండి 59 సంవత్సరముల వరకు ఉన్న రైతులు రైతు బీమాకు అర్హులు, ఆయన తెలిపినారు.

## ది అపరాలు అండ్ దాల్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు



సూర్యాపేట్ జూలై 21 నిజం చెపుతాం న్యూస్ :

ది అపరాలు అండ్ దాల్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దేవరశెట్టి రవిశంకర్, కార్యదర్శిగా చల్లా వెంకన్న, కోశాధికరిగా పైడిమర్రి రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అసోషియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అసోషియేషన్ అభివృద్ధితో పాటు వ్యాపారంలో కలిగే అంతరాయలను,ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందు కృషి చేస్తానని అసోషియేషన్ నూతన అధ్యక్షులు దేవరశెట్టి రవిశంకర్ తెలియజేశారు.

## ఘనంగా సాయిబాబా పూజ కార్యక్రమాలు



హుజూర్నగర్ జూలై 21( నిజం చెపుతాం)

గురు పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని హుజూర్నగర్ షిరిడి సాయిబాబా మందిరమును సర్వాంగ సుందరంగా అలంకరించినారు బాబా వారికి పంచామృతాలతో అభిషేకములు విశేష పూజలు ప్రధాన పూజారి రెంటాల సతీష్ శర్మ చేసినారు అన్నమయ్య భజన బృందం సభ్యులు ఆలపించిన సాయిబాబా భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి మందిరానికి బాబా దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సమాజం అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య ప్రధానకార్యదర్శి ఓరుగంటినాగేశ్వరరావు సహాయ కార్యదర్శి ఆకులరాము కోశాధికారి తడుపునూరి శేఖర్ పెద్దలు కుక్కడుపు రామ్మోహన్రావు గజ్జి ప్రభాకర్ కొత్త శ్రీనివాసరావు గార్లు బాబా భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తీకుల్ల సాయి రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ

### ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి




సూర్యాపేట్ జులై 21 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

ఆచరించే సిద్ధాంతాలు వేరయినప్పటికి ఒకరి నొకరు గౌరవించే సంప్రదాయం సూర్యాపేట లో ఎల్లప్పుడూ వుంటుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో 37 సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా సేవలు అందించిన జాతీయ వాది, పూర్వ ఎబివిపి నాయకులు, ఆపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు అయిన తీకుల్ల సాయి రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ సూర్యాపేట పట్టణంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తీకుల్ల సాయి రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులుగా పనిచేసి విద్యార్థులలో దేశభక్తి భావజాలం పెంపొందించారని అన్నారు. వారు తన పదవీ విరమణ తరువాత కూడ తాను నమ్మిన బాటలో పయనించి దేశ సేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తీకుల్ల సాయి రెడ్డి మాట్లాడుతూ తాను ఇంతకాలం జాతీయ వాదంతో పనిచేశానని, ఇక ముందు కూడ సంఘం ఆదేశాల మేరకు ఏ భాధ్యత ఇచ్చినా పనిచేస్తానని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సాయి రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాంచందర్ రావు, మురళీ మనోహర్ రావు, మట్టపల్లి రాధాకృష్ణ, బెల్లంకొండ రామ్మూర్తి, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మఠంపల్లి లో గుట్కా పట్టివేత...



మఠంపల్లి జూలై 21 నిజం చెప్తాం

పిడుగురాళ్ల నుండి నేరేడుచర్లకు ద్విచక్ర వాహనం ద్వారా తరలిస్తున్న 50 వేల విలువగల నిషేధిత గుట్కాలను పట్టుకున్న మఠంపల్లి పోలీసులు...నేరేడుచర్ల కు చెందిన పాన్ షాప్ యజమాని షేక్ నజీర్ గా గుర్తింపు...కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పీర్జాదిగూడ లోతట్టు ప్రాంతాలలో తుంగతుర్తి రవి పర్యటన



**- విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి,**
**- వర్షాలు తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21, నిజం న్యూస్ )గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా వర్షం కురవడంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు నీట మునగడం,కొన్ని కాలనీలలో తీవ్ర విద్యుత్ సమస్యలు,డ్రైనేజీలు పొంగడం,గమనించామని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశామని, వర్షాలు తగ్గేవరకు ప్రజలు కూడా అవసరమైతేనే బయటకు రావాలని, చిన్నపిల్లలు వృద్ధులను బయటికి పంపకూడదని, ముఖ్యంగా ప్రజలు ట్రాన్స్ఫార్మర్లు,మ్యాన్ హోల్స్ ఉన్న దగ్గర జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దీని ద్వారా దోమలను అరికట్టి డెంగ్యూ, మలేరియా రాకుండా చేయవచ్చని తుంగతుర్తి రవి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తుంగతుర్తి రవి కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాసారం నగేష్,పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, డివిజన్ల నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 207వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21, ( నిజం న్యూస్) ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్‌లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 207వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు జ్ఞాన పూల మాల వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బాబాసాహెబ్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు, కోశాధికారి రాపోలు రవి, ఉపాధ్యక్షులు ఏసూరి బాల పోచయ్య, నాగోల్ రమేష్, గంధమల చంద్రశేఖర్, సాయిప్రసాద్, లాలపేట్ వెంకటేష్, రమంతాపూర్ వెంకటేష్, బొప్పెన శ్రీధర్, నరసింగరావు, సలహాదారు జోన్నపల్లీ క్రాంతిరాజు, లాలపేట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా కేందర్నాథ్ జగద్గురు గారిని దర్శించుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్




సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జులై 21(నిజం చెపుతాం):-మహారాష్ట్ర లోని నాదేడ్ లో గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ 1008 భీమా శంకర్ శివ చర్యలు గారికి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఉమాదేవి, నగేష్ షేట్కార్ మాలదేవి దంపతులు దర్శించుకొని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో పాల్గొన మాజీ కేంద్ర మంత్రి శివరాజ్ పాటిల్, కర్ణాటక దావనగిరి ఎంపీ ప్రభ మల్లికార్జున్ వారిని ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కలిసి అభినందనలు తెలిపారు

## రుణమాఫీ పై.. సీఎం రేవంత్ రెడ్డి కు నర్సంపల్లి రైతులు పాలాభిషేకం



ఊర్కొండ న్యూస్ జులై 21 నిజం చెప్తం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియడిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ ఊరుకొండ : ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ విడతల వారీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసినందుకుగాను కృతజ్ఞతగా నర్సంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు నర్సంపల్లి రైతులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కారంచేడు మరణకాండము 39 సంవత్సరాలు, కుదరావృతం కావద్దన్న గ్యార శిరీష లాయర్






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21,( నిజం న్యూస్)కారంచేడు సంఘటన జరిగి 39 సంవత్సరములు గడుస్తున సందర్భంగా, అలాంటి సంఘటనలు పునరావృతం అవకుండా బడుగు బలహీన అట్టడుగు వర్గాలు ఒక తాటిపైకి రావాలి - గ్యారా శిరీష, బి.ఎ.,ఎల్ఎల్బి, (న్యాయవాది, మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు)ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 171వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా గ్యారా శిరీష, బి.ఎ.,ఎల్ఎల్బి., (న్యాయవాది, మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. శిరీష మాట్లాడుతూ ఈరోజు కు కారంచెడు మరణకాండ జరిగి 39 సంవత్సరములు గడుస్తున సందర్భంగా ఆ మృతవీరులకి నివాళులు అర్పించడం జరిగింది. ఆ మరణకాండలో మరణించిన తేలా మోషే, తేల ముత్తాయ, తేల యెహోషవా, దుడ్డు వందనం, దుడ్డు రమేష్, దుడ్డు అబ్రహం, దుడ్డు అలిసమ్మ పోరాట స్ఫూర్తిని, పోరాట పటిమను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఆ పోరాటానికి స్ఫూర్తినిచ్చింది డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలియజేసారు, ఆ మహనీయుడు బౌతికంగా మనతో పాటు లేకపోవచు కానీ భారత రాజ్యంగా రూపములో ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు తొడుగ నిడగా ఉంటారు అని తెలియజేసారు. నేను ఏంచుకునా న్యాయవధ వృత్తిని నేను ఒక బాధ్యాతగా భావిస్తా, అనుక్షణం బడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం పాటుపడతా, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ న్యాయవాద వృత్తిని సమాజం బాగు కోసం ఒక రకంగా ఉపయోగించారు నేను కూడా ఆయన బాటలోనే నడుస్తా. జై భీమ్ సినిమాలో జస్టిస్ కె చంద్రు స్ఫూర్తిని ముందుకు తీసుకుకెళ్తా అని తెలియజేసారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మేకల దాస్ కి కన్వీనర్, ఎస్సీ సెల్, మేడ్చల్ మల్కాజిగిరి పదవీ బాద్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.కారంచేడు మారణకాండకు నేటితో 39 ఏళ్లు గడుస్తున సందర్భంగా ఆ మృతవీరులకు పూలమాల వేసి నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా డి.భరత్ కారంచెడు మరణకాండ గురుంచి సవివరంగా వివరించారు. 17 జూలై 1985 నాడు అగ్రకుల అహంకారం కట్టెలు తెంచుకుంది, దళిత వాడ పై దండయాత్ర చేసింది. రాజకీయంగా, సామాజికంగా కులం పోషిస్తున్న పాత్రను, ముఖ్యంగా దళితుల స్థితిగతులను చర్చనీయాంశంగా మార్చిన ఘటన కారంచేడు. హరిత విప్లవం సాగిన ప్రాంతాల్లో దాని వల్ల బలపడిన శూద్ర అగ్రకులాలు దళితుల మీద సాగించిన దాడిగా దీనికి సామాజిక క్రమంలో ప్రాధాన్యముందని విశ్లేషకులు భావిస్తారు. తెలుగు నేల మీద జరిగిన ప్రధాన దాడులు కారంచేడు, చుండూరు. రెంటిలోనూ పారిన నెత్తుటికి నీటి పారుదల కాల్వలు సాక్ష్యంగా ఉండడం సామాజిక పరిణామంలో కీలకమైన అంశంగా చూడాల్సి ఉంటుంది. జూలై 17 నాటి దాడికి ముందే గ్రామంలో మాలలపై దాడి జరిగింది. దాంతో వారు చీరాల వెళ్లిపోయారు. ఎరుకల మీద దాడి చేశారు. వారు కూడా ఊరు వదిలిపోయారు. ఇక మిగిలింది మాదిగలు, వారిని చాలా సార్లు వేధించారు. చివరకు క్రిస్మస్ నాడు కొత్త బట్టలు కట్టుకుంటే కూడా సహించలేకపోయారు. అన్నింటికీ పరాకాష్ఠగా జూలై 17 నాడు చెరువు గట్టున మున్నంగి సువార్తమ్మ, వికలాంగుడైన చంద్రయ్య తాగునీటి చెరువులో వ్యర్థాలను కలపడాన్ని ప్రశ్నించడం సహించలేకపోయారు. చెర్నకోల్ దాడిని బిందె అడ్డుపెట్టి సువార్తమ్మ అడ్డుకోవడంతో ముఖ్యమంత్రి వియ్యంకుడి ఊరిలోనూ మాదిగలు ఎదురుతిరుగుతున్నారని తల్లడిల్లిపోయారు. దాంతో నాలుగైదు గ్రామాల వాళ్లు కలిసి దగ్గుబాటి చెంచురామయ్య ఇంట్లో మీటింగ్ పెట్టుకుని ప్రణాళికా బద్ధంగా దాడి చేశారు. కత్తులు, బరిసెలు, గండ్రగొడ్డళ్లు సహా మారణాయుధాలు పట్టుకుని తెగబడ్డారు, వెంటాడి వేటాడారు. ఒక్కొక్కరి ఒంట్లో 140 పోట్లు కూడా పొడిచారంటే ఎంత దుర్మార్గమో ఆలోచించండి అంటూ వివరించారు నాటి ఉద్యమ నాయకులు కత్తి పద్మారావు. ఆమరణ దీక్షకు పూనుకున్న తేళ్ల జడ్సన్ వంటి వారు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అనేక సామాజిక పోరాటాలకు కారంచేడు స్ఫూర్తిగా నిలిచింది. ప్రభుత్వ నుంచి ఎటువంటి పరిహారం తీసుకోకుండా 15 ఎకరాల భూమి కొని బాధితులకు అందించారు. దాని కొనుగోలులో అనేక మంది చేయూత అందించారు. చివరకు ప్రభుత్వం సంపూర్ణ ప్యాకేజీ అందించే వరకూ పోరాడి సాధించారు. ఆ క్రమంలోనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కూడా రూపొందించుకోగలిగాం అని పద్మారావు చెప్పారు. ఎన్టీఆర్ ప్రభుత్వం దిగిరావడానికి మహిళల పోరాటమే మూలం, జూలై 17 నాటి ఘటనల తర్వాత వరుసగా ఉద్యమాల వేడి రాజుకుంది, ఘటనపై దేశమంతా ఆందోళనలు మిన్నంటాయి. వివిధ సంఘాలు ఐక్యంగా ఉద్యమాలకు దిగారు, అందులో భాగంగా దళిత మహాసభను ఏర్పాటు చేశారు. కత్తి పద్మారావు నేతృత్వంలో ఏర్పడిన ఐక్య పోరాట కూటమిలో వివిధ సంఘాలు భాగస్వాములయ్యారు. చీరాలలో సెప్టెంబర్ 1న చీరాలలో జరిగిన బహిరంగ సభతో మరింత ఉద్ధృతమయ్యింది. సెప్టెంబర్ 10న బంద్ కూడా జరిగింది, మధ్యలో రాస్తారోకోలు, రైల్ రోకోలు వంటి రూపాల్లో నిరసనలు సాగించారు. అక్టోబర్ 6న విజయవాడలో బహిరంగసభ జరుగుతుండగా లాఠీచార్జ్ కూడా జరిగింది. సభలో ప్రసంగిస్తుండగా కత్తి పద్మారావుని వ్యాస్ సారధ్యంలోని పోలీసులు అరెస్ట్ చేసి, అడ్డుకున్న అనేక మందిపై తీవ్రంగా లాఠీఛార్జ్ కి చేశారు. ఆ తర్వాత అక్టోబర్ 27న మహిళలు హైదరాబాద్ కేంద్రంగా సాగించిన పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా నాటి సీఎం ఎన్టీఆర్ ఇంటిని ముట్టడించి, ఆయన బయటకు వచ్చి నిరసనకారుల డిమాండ్లపై స్పందించే వరకూ కదిలేది లేదంటూ 600 మంది మహిళలు బైఠాయించడం పెద్ద సంచలనంగా మారింది. అప్పటికే విజయవాడలో లాఠీ దెబ్బలు తిన్నప్పటికీ మహిళలు మాత్రం ముందుకు కదిలారు. వారి చైతన్య స్ఫూర్తితో నేరుగా అసెంబ్లీ వద్ద సీఎంని అడ్డుకోవాలని అనుకున్నప్పటికీ సమాచారం అందుకుని సీఎం ఎన్టీఆర్ అబిడ్స్ లోని తన ఇంటికే వెళ్లిపోయారు. దాంతో మేము కూడా అక్కడికే వెళ్లి ఇంటి ముందు బైటాయించారు. గంటల కొద్దీ గడుస్తోంది. పోలీసులు మమ్మల్ని బెదిరించినా వెనక్కి తగ్గలేదు, చివరకు సీఎంతో చర్చల కోసం అంటూ బొజ్జా తారకం సహా కొందరు మహిళలను ఇంట్లోకి తీసుకెళ్లారు. లోపల కాదు, బయట ప్రజల్లోకి రావాలని పట్టుబట్టి ఆయన రోడ్డు మీదకు వచ్చేలా చేసారు. రెండు గంటల పాటు ఘెరావ్ చేసి 28 డిమాండ్లకు ఆయన అంగీకారం తెలుపుతూ సంతకాలు చేసేలా చేసారు. చివరకు ఎస్ ఆర్ శంకరన్ ఆధ్వర్యంలో హామీలన్నీ అమలయ్యేందుకు చర్యలు తీసుకోవాలని పెట్టిన డిమాండ్ కూడా ఎన్టీఆర్ అంగీకరించాల్సి వచ్చింది. దగ్గుబాటి చెంచురామయ్య 1989లో హత్యకు గురయ్యారు. తామే హత్య చేసినట్టు, కారంచేడు ఘటనకు బాధ్యుడిగా, ఆ దాడికి ప్రతీకారంగా హత్య చేసినట్టు పీపుల్స్ వార్ ప్రకటించింది. ఈ కేసులో ఐదుగురికి మరణ శిక్ష విధిస్తూ 1994లోనే గుంటూరు సెషన్స్ కోర్ట్ తీర్పు చెప్పింది. ఆ తర్వాత కొందరికి క్షమాభిక్ష లభించింది. మీడియా సహకారం బాధితులు కులం, మతం వంటి విబేధాలను పక్కనపెట్టి ఒక్కటిగా ముందుకు కదిలితే ఉద్యమాలు ఎలాంటి ఫలితాలు సాధిస్తాయన్నది కారంచేడు నిరూపించిందన అని తెలియజేసారు. బాధితులకు న్యాయం జరిగేందుకు శంకరన్ కృషి హైదరాబాద్ లో సీఎం ఇంటిని మహిళలు ముట్టడించిన సమయంలో ఇచ్చిన పునరావాస ప్యాకేజీ అమలు బాధ్యతను సీనియర్ అధికారి ఎస్. ఆర్ శంకరన్కు అప్పగించారు. ఆయన ఆధ్వర్యంలోనే 1986 ఫిబ్రవరి 16న చీరాల ఐఎల్ టీడీని ఆనుకుని విజయనగర్ కాలనీకి శంకుస్థాపన జరిగింది.ఇక బాధిత కుటుంబాల్లో ఆర్హులకు ఉద్యోగాలు, రెండు ఎకరాల భూమి, అందరికీ ఇళ్ల నిర్మాణం, ఉపాధి కోసం స్వయం కృషి సంస్థ ఏర్పాటు వంటి హామీలన్నీ అమలులో శంకరన్ బృందం చొరవ బాధితులకు ఉపయోగపడింది. ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు ఈ కేసులో ఒంగోలు ట్రయల్ కోర్టు 159 మందికి జీవిత ఖైదు విధించింది. కానీ దాన్ని ఏపీ హైకోర్టు కొట్టివేయడంతో చివరకు 1998 అక్టోబర్లో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. సరిగ్గా పదేళ్లకు అంటే 2008 డిసెంబర్ 19న, సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అప్పటికే పలువురు నిందితులు మరణించడంతో ఇక మిగిలిన వారిలో ప్రధాన నిందితుడు అంజయ్యకు జీవిత ఖైదు, మరో 29 మందికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ మరణకాండలో మరణించిన తేలా మోషే, తేల ముత్తాయ, తేల యెహోషవా, దుడ్డు వందనం, దుడ్డు రమేష్, దుడ్డు అబ్రహం, దుడ్డు అలిసమ్మ గార్ల పోరాట స్ఫూర్తిని, పోరాట పటిమను ముందుకు తీసుకువెళ్లాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. ఈ రోజు సూక్తి సచిన్ చెప్పారు : జీవితం సుదీర్ఘంగా కాకుండా గొప్పగా ఉండాలి అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్(కన్వీనర్, ఎస్సీ సెల్, కాంగ్రెస్ పార్టీ, మేడ్చల్ మల్కాజిగిరి), కట్కూరి నర్సింగ్ రావు(అధ్యక్షులు, గంగపుత్ర సంఘం), ఈరిటం శ్రీనివాస్(ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం), మోతుకుపల్లి, కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ), గంగారాం అంజయ్య, బాల్నగర్ గణేష్ గౌడ్, కృష్ణం రాజు, చిలుగూరి ఆనంద్, విష్ణు, భరత్, సచిన్, అఖిల్, ప్రవీణ్, సాయి చరణ్, వివేక్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాది ప్రజా పాలనా ఫామ్ హౌజ్ పాలన కాదు


**- సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 21 (నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీది ఫామ్ హౌస్ పాలన కాదని, ముఖ్య మంత్రితో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై ఘాటు వ్యాఖ్యలు చేసిన కేకే. మాటమీద నిలబడి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తులు కడుతున్నా మని, మొదటి విడత 32 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మిగతా 2 విడతల్లో పూర్తిస్థాయి రెండు లక్షల రుణమాఫీని ప్రభుత్వం చేసి తీరుతుందని, కేసీఆర్ లాగా ఫామ్ హౌస్ లో ఉండి నిర్ణయాలు తీసు కోవడం కాదు, మంత్రులందరూ కమిటీగా ఏర్పడి రుణ మాఫీ విధి విధానాలను రూపొందించారని, రైతు బంధు పథకంపై కూడా ప్రజాభిప్రాయాలు సేకరిస్తున్నం రుణ మాఫీపై మాట్లాడే అర్హత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు లేదని, పీఠాలు కదులుతున్నాయనే, పిచ్చి పట్టినట్లు తలా తోకా లేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రుణ మాఫీ చెయ్యక పోతే రాజీనామా చేస్తానని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంటే, రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు ఇప్పుడు ఆరు గ్యారెంటీల పేరిట మాట మారుస్తున్నాడని, నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగం నోటిఫికేషన్ ప్రభుత్వం ఇచ్చింది, ఇచ్చిన నోటిఫికేషన్లు రద్దు చేయాలని, కొంత మందిని రెచ్చ గొడుతూ రాజకీయ లబ్ధి కోసం దొంగ దీక్షలు కొందరు నేతలు చేపిస్తున్నారని, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నం, రాహుల్ గాంధీ ఇచ్చిన రుణ మాఫీ అమలు చేసినం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న హామీల అమలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నరు, గత బీఆర్ఎస్ అవినీతి అరాచక పరిపాలనలో ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. ఆరు గారెంటిలని నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి నాయత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, తెలంగాణ అక్క చెల్లెలకు మాట ఇచ్చిన విధంగా సబ్సిడీపై గ్యాస్ ఇస్తూ రు.600 కోట్లను కడుతున్నం గృహ జ్యోతి పథకంలో రూ.200 కోట్లను ఇస్తున్నామని, పార్టీ భవిష్యత్ ను పక్కకు పెట్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీరాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి ప్రజల నెత్తిపై అప్పు బారాన్ని మోపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంది, ఎంత ఆర్థిక భారమైన రైతులను ఆదుకొనే ఉద్దేశ్యంతో రైతు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, తెలంగాణ అక్క చెల్లెలకు మాట ఇచ్చిన విధంగా సబ్సిడీపై గ్యాస్ ఇస్తూ రు.600 కోట్లను కడుతున్నం, గృహజ్యోతి పథకంలో రూ.200 కోట్లను ఇస్తున్నాం, సోషల్ మీడియాలో విష ప్రచారం చేసుడు సరి కాదని, అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, జిల్లా చేనేత అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర దేవరాజు, జిల్లా నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివ ప్రసాద్, కత్తెర దేవదాస్, మ్యాన ప్రసాద్, మున్సిపల్ కాన్సిలర్ డాక్టర్ రవి, మాజీ ఎంపీటీసీ బైరి నేనీ రాము, బిమావరం శ్రీనివాస్, శంకర్, మిరాల శ్రీనివాస్, రాపెల్లి కళ్యాణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

**- ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న బాబా వారి స్వర్ణ కిరీటం**



భద్రాచలం జూలై 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని కాలేజ్ సెంటర్లో ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవ గా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం 5 .30నిమిషాలకే మేలుకొలుపు సేవ అనంతరం బాబా వారికి పాలాభిషేకం నిర్వహించి పుష్పాలతో అలంకరించి భక్తులందరికీ దర్శన అవకాశాన్ని కల్పించారు. అనంతరం బాబా దర్శనానికి వచ్చిన భక్తులందరికీ సహస్రనామం గోత్రనామ పూజ నిర్మించిన ఆలయచకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. గురు పౌర్ణమి సందర్భంగా బాబా ఆలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు.5 వసంతాలు పూర్తి చేసుకున్న స్వర్ణ కిరీటం2018 లో అప్పటి బాబా ఆలయ అధ్యక్షులు మాగంటి సూర్యం ఆధ్వర్యంలో భక్తుల భాగస్వామ్యంతో సాయిబాబా వారికి స్వర్ణ కిరీటాని చేయించాలని నిర్ణయం తీసుకొని బాబా వారి భక్తులు అందరి సహాయ సహకారాలతో బాబా వారికి స్వర్ణ కిరీటాన్ని తయారు చేపించగా ఆలయ అధ్యక్షుడు మాగంటి సూర్యం అభ్యర్థన మేరకురాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం బాబాలయానికి విచ్చేసి స్వయంగా తన చేతులతో బాబా వారికి కిరీటాన్ని అలంకరింపజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రత్యేక ఆధ్యాత్మికత ప్రాధాన్యతను సంతరించుకున్న కిరీట ధారణ మహోత్సవ కార్యక్రమానికి భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కిరీట ధారణ మహోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. స్వర్ణ కిరీటంతో పాటు బాబా వారికి స్వర్ణ హారాన్ని కూడా భక్తుల భాగస్వామ్యంతోనే తయారు చేయించగా ఆదివారం గురు పౌర్ణమి పర్వదినాన బాబా వారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచినటువంటి స్వర్ణ కిరీటాన్ని స్వర్ణమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తుమ్మలపల్లి సతీష్ బాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సింగపల్లి ప్రసూతి ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సందర్శించారు



నిజాం న్యూస్ వనపర్తి జిల్లా జూలై 21 ఆస్పత్రిలో బాలింతలకు చిన్నారులకు గర్భవతులకు అందించే వైద్య సేవలు గురించి డ్యూటీలో ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు బాలింతలకు గర్భవతులకు ఇబ్బందులు లేకుండా ఆయన వైద్యులకు సూచించారు. ఆస్పత్రిలో పరిశుభ్రత చేసే సిబ్బందితో వనపర్తి నియోజవర్గ ముఖాముఖి మాట్లాడారు చిత్రంలో వనపర్తి సభ్యులు తూడి మేఘా రెడ్డి. వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకలమహేష్. మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య యాదవ్. వనపర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త అక్కకుల సతీష్. కాంగ్రెస్ నాయకులు వనపర్తి మాజీ జడ్పిటిసి ఏరువా వెంకట యాదవ్. వైద్యులు పగడాల శ్రీనివాస్ . సుగురు ఎల్ఐసి కృష్ణ యాదవ్. గంధంశరవ%శీ%ద. మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు. ధ్యారపోగు వెంకటేష్. బొంబాయి మన్నెంకొండ. శశి. శివ తదితరులు ఉన్నారు....

## నా చివరి క్షణాల్లో కూడ ఒక మొక్కనాటే చనిపోతా



**- హరిత మిత్ర అవార్డు గ్రహీత.వనజీవి దైద వెంకన్న**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 21,( నిజం న్యూస్) నా చివరి క్షణం ల్లో కూడా ఒక మొక్క నాటే చనిపోతా అవి పరి త మిత్ర అవార్డు గ్రహీత, వనజీవి దైవ వెంకన్న అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఇందిరా నగర్ లో వల్లపు రాములమ్మ మరణించారు. ఆదివారం పెద్ద కర్మ సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా వారి కుమారులు.భిక్షం.ఎర్రయా లతో ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో వారి ఇంటి ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనజీవి దైద వెంకన్న మాట్లాడుతూ, గత 16 సంవత్సరాలుగా శుభ.అశుభ కార్యక్రమాలకు మొక్కలు నాటే కార్యక్రమన్ని ఆనవాయితీగా పెట్టుకొని కొనసాగిస్తున్నానని అన్నారు.రాబోయే భావితరాల కోసం బాధ్యతగా నా తుది శ్వాస ఉన్నంత వరకు పర్యావరణా పరిరక్షణ కోసం మొక్కలు నాటుతానని తెలిపారు. మాలాంటి వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూతుర్లు లక్ష్మి. కడారి నీలమ్మ.కొమురమ్మ. అల్లుళ్లు.మనుమరాళ్ళు. మనుమలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**- తొర్రూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్**

తొర్రూరు జూలై 21(నిజం న్యూస్)గత మూడు రోజులుగా పడుతున్న వర్షాలకు నష్టపోయిన బాధితులను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని దుబ్బతండ గ్రామపంచాయతీలోని సోమ్లా తండాలో గత మూడు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయిన జాటోత్ పాండు ఇల్లును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు నష్టపోయిన బాధితులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం తరపున తక్షణమే ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు లింబ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి అత్యవసరం అయితేనే బయటికి వెళ్ళాలి



చెన్నరావుపేట్రిపోర్టర్ జూలై 21(నిజం న్యూస్ )నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా,చెరువుల నిండి వాగులు వంకలు పొర్లే అవకాశం ఉన్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.... వర్షానికి తడిసి ఉన్న కరెంటు పోల్స్ ను ముట్టుకోకూడదు....ప్రయాణించే రోడ్లపై వరదలు పోతుంటే వాటిని దాటడానికి ప్రయత్నించకూడదు..... పశువుల కాపరులు వీలైనంతవరకు వర్షం,తగ్గే వరకు పశువులను మేపడానికి వెళ్లకూడదు.....మత్స్యకారులు ఎవరైనా ఉంటే చేపలు పట్టడానికి వెళ్లకూడదు..... పాత శిధిలా వ్యవస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలి.... వర్షాల వల్ల ఇంకా ఏవైనా ఇబ్బందికర పరిస్తితులు ఏర్పడితే వెంటనే పోలీసు, రెవెన్యూ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లకు సమాచారం అందించి తక్షణ సహాయం పొందగలరని ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## బిజెవైఎం నుండి కాంగ్రెస్ లోకి చేరిన మాందాటి లక్ష్మణ్ యాదవ్



**- ఎల్లారెడ్డి పేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో చేరిక:**

ఎల్లారెడ్డిపేట,జూలై 21, (నిజం చెపుతాం)ఎల్లారెడ్డి పేట మండలం రాగట్లపల్లి గ్రామానికి చెందిన బిజెవైఎం మండల జనరల్ సెక్రటరీ మాందాటి లక్ష్మణ్ యాదవ్ ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాందాటి లక్ష్మణ్ యాదవ్ బిజెవైఎంలో నాలుగేళ్ల పాటు పని చేశారు. రాగట్లపల్లి మాజీ సర్పంచ్ మాందాటి రాజు యాదవ్ కు స్వయానా సోదరుడు అయినప్పటికీ లక్ష్మణ్ యాదవ్ బిజెవైఎంలో చురుకుగా పని చేశారని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రాణి రుద్రమ దేవి ఎన్నికల్లో ఆమె వెన్నంటి ఉండి పని చేసినా తనకు పార్టీలో సముచిత స్థానం దక్కలేదని, నా గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ కోసం నాలుగు సార్లు ప్రస్తుత కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసిన ఫలితం దక్కలేదని బీజేపీ పార్టీలో ఎన్ని రోజులు ఉన్న తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని, కుల, మత భేదం చూపకుండా ప్రతి వర్గానికి న్యాయం చేకూర్చే విధాంగ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నేరవేరుస్తుంధని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని ఈ సందర్భంగా లక్ష్మణ్ యాదవ్ అన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు.**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**




ఏటూరునాగారం(ములుగు)జూలై 21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:జిల్లాలో గత మూడు రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో గూగుల్ మిట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారీవర్షాల పై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు.వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రం అన్ని ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారులను సూచించారు.గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు.అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, ట్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు.వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విధ్యుత్, ఆర్ %ఆ% బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు.డీపీఓ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు.నీటిపారుదల శాఖ సిబ్బంది ఏ ఈలు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలి. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. ఈ ఈ ల ద్వారా నివేదికలను సమర్పించాలన్నారు.గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి.జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలివర్షాలు మరియు పారిశుద్ధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

## ఛీ... ఛీ... వీళ్ళు పెద్దమనుషులా..!

- పోక్సో రాజీ పై రూ. 6.50లక్షలు హంఫట్.
- సెటిల్మెంట్ పేరుతో పెద్ద మనుషుల బాగోతం
- మాయమాటలతో నమ్మించి రాజీ అగ్రిమెంట్.
- రాజీ తాలుకు డబ్బులడిగితే బెదిరింపులు.
- బాధితులను నెలల కొద్ది తిప్పుకుంటున్న పెద్దమనుషులు.
- పెద్ద మనుషులపై కురవి పోలీస్ స్టేషన్లో పిర్యాదు..?





కురవి,నిజంచెపుతాం,జూలై,21: సెటిల్మెంట్ పేరుతో పెద్దమనుషులు రాబాందుల పేద ప్రజల రక్తాన్ని పీల్చుకు తింటున్నారు.పెద్ద "గద్దలు" నిత్యం పోలీస్ స్టేషన్,తహసీల్దార్ కార్యాలయం చుట్టూ మకామ్ వేసి సమస్య ఉన్నవారిని అడిగి తెలుసుకొని మేమున్నాం అంటూ నమ్మకం కల్పించి ఇరువర్గాల మధ్య భేరం కుదిరించుకొని సెటిల్మెంట్ కు దిగుతారు.పంచాయతీ ఇరువైపులా లక్షల్లో జమానత్ పేరుతో వసూళ్లు చేస్తారు.కుదుర్తే ఒకే.., లేదంటే వాయిదా వేసి సీనిమా చూపిస్తున్నారు. కొంతమంది పెద్దమనుషులు.వీరికి రోజువారీ పని సెటిల్మెంట్ వారికి కేరాఫ్ అడ్రాస్ గా మారింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని రాజోలు గ్రామ హరిదాసు తండాలో పోక్సో కేసు రాజీ పై పెద్దమనుషులు రూ.6.50లక్షలు హంఫట్ చేసిన ఘటనే అందుకు నిదర్శనం.

**సెటిల్మెంట్ పేరుతో పెద్ద మనుషుల బాగోతం..,**

పెద్ద మనుషులు మాయమాటలతో నమ్మించి, మోసపూరితంగా పోక్సో కేసులో రాజీ చేయించుకొని, ఆ తదుపరి రాజ్ తాలూకు డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్న వారిలపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కురవి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు సమాచారం. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని హరిదాసు తండాకు చెందిన ఓ మైనర్ బాలికపై హరియతండా(హరిదాసుతండా)కు చెందిన ఓ యువకుడు గత నాల్గు ఏళ్ళ క్రితం మైనర్ గిరిజన బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినందున బాలిక తల్లి పిర్యాదు మేరకు అతనిపై "పోక్సో" చట్టం క్రింద అప్పటి పోలీస్ అధికారులు కేసు (ఎఫ్ఐఆర్ నెం. 103/2020 నమోదు చేసినారు.సదరు కేసు కోర్ట్ యందు ఎస్సీ నెం.62/2021 గా నమోదు కాబడి,అట్టి కోర్ట్ యందు సదరు కేసు విచారణకు రాగా నిందితుని వైపు తరుపున పెద్ద మనుషులు రాజోలు స్థానిక మాజీ ఎంపిటిసి తో పాటు మరో ఇద్దరు పెద్దమనుషులు రూ.3 లక్షలకు సెటిల్మెంట్ కుదిర్చుకొని బాధితులకు మాయమాటలు చెప్పి ఒప్పించారు. సాక్ష్యులకు ఒక రేటు,బాధితులకు మరో జరిమానా విధించి పరిహారం ఇప్పిస్తామని ఇరుగురిని ఒప్పించారు.గత 2023 ఆగస్టు 29న అంగీకార పత్రం వ్రాసుకొని రూ.13 లక్షలకు సెటిల్మెంట్ చేశారు. దీంతో కేసు కొట్టుడు పోయేవిధంగా బాధితులు సహకరించడంతో అట్టి కేసు కొట్టుడు పోయింది. ఇంతటితో బాగానే ఉంది. అసలు క్విస్ట్ ఇప్పుడే మొదలైంది.పెద్దమనుషులు రూ. 16 లక్షలు బాధితులకు చెల్లించాలని ఆ వ్యక్తి నుంచి వసూలు చేశారు. అందులో రూ.9.50లక్షలు బాలిక తల్లిదండ్రులకు చెల్లించి మిగతావి వాయిదా పెట్టారు. కేసు కొట్టుడు పోయాక ఇస్తామని చెప్పడంతో పైగల సదరు పోక్సో కేసు 05.01.2024 నాడు కోర్ట్ యందు కొట్టివేసినారు.నష్టపరిహారం తాలూకు డబ్బులు ఇంకా రూ. 3.50 లక్షలు, అక్షరాల మూడు లక్షల ఏభై వేలు పెద్ద మనుష్యుల వద్ద ఉంచుకొని బాధితులకు చెల్లించుట లేదు. పైపెచ్చు సదరు నష్టపరిహారం తాలూకు డబ్బులు అడిగితే మీకు దిక్కున్నచోట చెప్పుకోండి, కేసు కొట్టుడుపోయింది కదా,పోలీస్ వారు కూడా మమ్ములను ఏమిచేయలేరు.వారిని కూడా మేము ఎప్పుడో కట్టుకున్నాము అంటూ, డబ్బులు అడిగితే మాపైనే తప్పుడు కేసులు పెడుతామంటూ,చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడుచున్నారని బాధితులు కురవి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు విశ్వానీయా సమాచారం.


## బ్రిడ్జి నిర్మాణ పనులను మరియు వరుద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు)జూలై 21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు మండలం లోని జాకారం గట్టమ్మ దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మరియు అక్కడి వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి డాక్టర్ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ... గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని ముఖ్యంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి ఎవ్వరూ కూడా చాపల వేటకు వెళ్లవద్దని జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది లోతట్టు ప్రాంతాల లో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించి విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి వర్యులు సీతక్క సూచించారు.

## అదుపుతప్పి లోయలో పడ్డ కారు

**- సురక్షితంగా రక్షించిన నిర్మల్ పోలీసులు**



నిర్మల్ బ్యూరో జూలై 21( నిజం చెబుతాం ప్రతినిధి) శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టది అన్న సామెత అక్షరాల నిజమని రుజువైంది ఆదివారం ఉదయం రెండు గంటల సమయంలో హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం మహారాష్ట్ర నాగపూర్కు కారులో ప్రయాణిస్తున్న సమయములో పొగ మంచు అధికంగా ఉండడంతో కారు అదుపుతప్పిమహబూబ్ నగర్ ఘాట్ రెండవ సెక్షన్ వద్ద లోయలో పడింది కారు లో ప్రయాణిస్తన్ను రాదకృష్ణ అయన భార్య కుమారుడు వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన నిర్మల్ పోలీసులు డిసిఆర్బిసిఐ గోపీనాథ్ ఎస్సై శ్రీకాంత్ లు కలిసి లోయలోపడ్డ కారును గుర్తించి చాకచక్యంగా ఆ ముగ్గురిని బయటకు తీశారు వీరికి స్వల్ప గాయాలు కావడంతో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు హైదరాబాద్ సరూర్నగర్ కు చెందిన వారుగా గుర్తించారు ముగ్గురిని సురక్షితంగా బయటకు తీసిన పోలీసులను నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల అభినందనలు తెలిపారు చాకచక్యంగా బయటికి తీసిన నిర్మల్ పోలీసులను జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క సైతం ఎస్పీ తోపాటు పోలీసులను అభినందించినట్లు సమాచారం

## వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

**- జూలై 22 నుండి జరిగే రిలే నిరాహార దీక్షల పోస్టర్ ను ఆవిష్కరించిన జేఏసీ నాయకులు:**



రాజన్న సిరిసిల్ల జిల్లా,జూలై 21,(నిజం చెపుతాం)సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న విద్యుత్, ఉపాధి ఇతర సమస్యలను ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పెద్ద ఎత్తున ప్రభుత్వం, ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించు కోవడంలో భాగంగా సిరిసిల్ల పవర్లూమ్స్ వస్త్ర పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల సమాఖ్య జేఏసీ ఆధ్వర్యంలో జూలై 22 సోమవారం రోజు నుండి సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద చేపట్ట బోయే రిలే నిరాహార దీక్షలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జేఏసీ సభ్యులందరూ కలిసి చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు తాటిపాముల దామోదర్, ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవి, ఎఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల నాయకులు పంతం రవి, కోడం రమణలు మాట్లాడుతూ, మనుషుల మానాలను కాపాడే నేతన్నలకు ఉపాధి కల్పించి చేయూతనందించాల్సిన ప్రభుత్వం గత 6 మాసాలుగా వివిధ సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమను పట్టించుకో కుండా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించడం వలన దాదాపు ఇప్పటి వరకే 10 మంది నేతన్నలు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలు చేసుకుని చనిపోయారని అయినా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా సిరిసిల్ల నేతన్నల జీవితాలతో చెలగాట మాడుతుందని మండిపడ్డారు.కొన్ని నెలల నుండి పరిశ్రమలో విద్యుత్తు, ఇతర సమస్యల వల్ల పరిశ్రమపై ఆధారపడిన వారందరూ ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే చాలా మంది యజమానులు, ఆసాములు తమకు జీవనాధారమైన సాంచెలను పగలగొట్టి తుక్కు కింద అమ్ముకుంటున్నారని, ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే గనుక సిరిసిల్లలో పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ కనుమరు అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం, నెలకొన్న సమస్యలు, ప్రస్తుతం ఉపాధి లేక పస్తులుంటున్న నేతన్నల పరిస్థితిని ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం ద్వారా ప్రభుత్వం ముఖ్య మంత్రి గారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించుకోవడంలో భాగంగా సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలోని అన్ని యజమానుల సంఘాలు, వ్యాపార సంఘాలు, ఆసాములు మరియు కార్మిక సంఘాలు, అనుబంధ పరిశ్రమల సంఘాలు అన్ని ఐక్యంగా జేఏసీగా ఏర్పడి జూలై 22 సోమవారం రోజు నుండి సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించుకోవడంతో పాటు పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలను చేపట్టడం జరుగుతుందని కావున సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ ఆందోళన పోరాటాలలో పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ మరియు అన్ని అనుబంధ పరిశ్రమల సంఘాల నాయకులు, సభ్యులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు భాస్కర్, కట్టెకోల లక్ష్మీనారాయణ, మండల సత్యం, బండారి అశోక్, గౌడ రాజు, ఏనుగుల ఎల్లయ్య, బూట్ల నవీన్, శ్రీరామ్ సత్యం, కోడం అశోక్, మండల బాలరాజు, గంగుల శ్రీనివాస్, శ్రీగాద విష్ణు, అన్నల్దాస్ శ్రీనివాస్, సిరిమల్ల సత్యం, కుమ్మరికుంట కిషన్, చేరాల అశోక్, నల్ల ప్రదీప్, సాప గణేష్ తధితరులు పల్గొన్నారు.

## గిరిజన మహిళ పోకులు దమ్మక్క చేసిన సేవలు అమోఘం





చర్లజూలై 21 (నిజం న్యూస్ ) సీతారాముల భక్తురాలు పోకులు దమ్మక్క సీతారాములకు చేసిన సేవలు అమోఘమని భద్రాచలం రామాలయం ఈఓ రమాదేవి అన్నారు ఈ సందర్భంగా ఆదివారం పోకులు దమ్మక్క యాత్రను పురస్కరించుకొని ఆర్ కొత్తగూడెం లోని శ్రీ విజయ రామ మందిరం లో సీతారాముల కళ్యాణం ఈఓ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దమ్మక్క సీతారాములకు చేసిన సేవల గురించి వివరించారు విజయ రామ మందిరంలో ప్రతి సంవత్సరం జరిగే సీతారాముల కళ్యాణానికి భద్రాచలం రామాలయం నుండి స్వామివారికి వస్త్రాలు అందజేస్తామని తెలిపారు ధూప నైవేద్యాల గురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి మంజూరుకై ప్రయత్నిస్తామన్నారు

## మువ్వా విజయబాబుకు శుభాకాంక్షలు తెలిపిన దమ్మపేట మండల నాయకులు



దమ్మపేట జులై 21(నిజం న్యూస్): తెలంగాణ నీటిపారుదల శాఖ అభివృద్ధి చైర్మన్ గా మువ్వా విజయబాబు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల నాయకులు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని కార్యాలయం వద్ద విజయబాబును కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ,దమ్మపేట మండల నాయకులు కక్కిరాల రమేష్,సాయిల నర్సింహారావు,చామర్తి గోపిశాస్త్రి,చిన్నశెట్టి యుగంధర్,చిన్నశెట్టి సత్యనారాయణ, చక్రాల మల్లేశ్వరరావు,నాగభూషణం,ఆళ్ల పండు,చిన్నశెట్టి గోపి,చిన్నశెట్టి మధు,ఫజిల్ భక్షి,సయ్యద్ సర్దార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తీయజేశారు.

## ప్రజలు అధికారులకు సహకరించాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐపీఎస్



భద్రాచలం జులై 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముంపు ప్రాంతాల ప్రజలు అధికారులు సూచించిన విధంగా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, ఎటువంటి జాతీయం చేయకుండా అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఇంద్రావతి నది, ఎగువ ప్రాంతం నుండి వచ్చే వరదతో గోదావరి నీటిమట్టం గంట గంటకు వేగంగా పెరుగుతుందని లోతట్టు గ్రామాల ప్రజలు చర్ల,దుమ్ముగూడెం, భాద్రాచలం మండలాలలోని ముంపు గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిరావడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐఏఎస్ తెలిపారు. గోదావరికి ఎగువనున్న ప్రాజెక్టుల నుంచి ఉధృతంగా నీరు వస్తున్నందున ఈ రోజు సాయంత్రం వరకు భద్రాచలం వద్ద గోదావరి 40 అడుగులకు చేరే అవకాశం ఉన్నదని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముంపుకు గురయ్యే ప్రాంత ప్రజలు జాప్యం చేయక యంత్రాంగానికి సహకరించి పునరావాస కేంద్రాలకు రావాలని కలెక్టర్ సూచించారు.అలాగే వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దని చెప్పారు. అత్యవసరమైతే కంట్రోల్ రూములకు కాల్ చేయాలని చెప్పారు. ఏమైనా ప్రమాదాలు ఏర్పడినప్పుడు వెంటనే అధికారులకుతెలియజేయాలన్నారు జలాశయాల వద్దకు ప్రజలు రాకుండా పటిష్ట నియంత్రణ చేయాలని చెప్పారు. వరద నిలిచిన రహదారులల్లో రవాణా నియంత్రణకు ట్రాక్టర్లు అడ్డు పెట్టాలని అధికారులను ఆదేశించారు.

## కోనో కార్పస్ మొక్కలు తొలగించండి -ఎంఎల్ఏ రాగమయి



,పెనుబల్లి, జులై 21( నిజం చెపుతాం )సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని మండలాలలో పెంచిన కోనో కార్పస్ మొక్కలను తొలగించమని సంబంధిత అధికారులకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రా గ వ ం ం ం ద య ా న ం ద్ అదేశాలిచ్చారు,కోనో కార్పస్ చెట్ల వలన ప్రజలకు మొక్కల పుప్పొడితో అస్తమా, అలర్జీ ,శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, అలాగే ఆకులను పశు వులు తినవని, చెట్టుపై పక్షులు వాలవని జీవ వైవిధ్యం, భూగర్భ జలాలపైతీవ్రప్రభావంచూపుతాయని ,భూగర్భంలోని పైప్‌లైన్లు, కేబుల్ వ్యవస్థకూ నష్టం తలెత్తే అవకాసం ఉన్నందున ఈ చెట్లను తొలగించమని ఆదేశాలు ఇచ్చారు,మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా నియోజకవర్గ పరిధిలోని నర్సరీలలో కూడా ఇలాంటి మొక్కలు పెంచవద్దని, హరితహారంలో కూడా ఈ మొక్కలు వేయొద్దని,అధికారులకు ఫారెస్ట్ అధికారులకు అదేశాలిచ్చారు.

## మన్యంలో సేవలు చేస్తున్న కలియుగ వ్యాసుడు.. ఈ చైతన్య స్వామి

**- ఇటువంటి మహాత్ములు ఇంకా ఇలలో ఉన్నారు కాబట్టే ధర్మం నిలబడి ఉంది.**



భద్రాచలం జులై 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీనృసింహ భక్తకుటుంబం ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని గో గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంలో అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది. ఆశ్రమ నిర్వాహకులు నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు విశ్వగురు వరల్డ్ రికార్డు గ్రహీత డా. కృష్ణ చైతన్య స్వామిని అత్యంత భక్తి శ్రద్ధలతో శిష్యులు సత్కరించడం జరిగినది. అలానే మన్యంలో వారు చేసిన సేవలకు కృతజ్ఞతగా హరిజన గిరిజన పల్లెల్లో ఈరోజు తమ గురుదేవులుగా పేదోళ్ల పెద్దకొడుకుగా తలచే చైతన్య స్వామి కి పాదపూజలు చేసి పరవశించిపోయారు శిష్యులు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గురు సేవలో తరిస్తున్న ఈమన్యం బిడ్డలు ఎందరికో ఆదర్శం. ఈరోజు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెం గ్రామానికి చెందిన శిష్యుల కోరిక మేరకు ఆగ్రామానికి వెళ్ళినప్పుడు చైతన్య స్వామికి ఓపేద తల్లి దీన స్థితిని చెప్పారు ఆఊరి భక్తులు, రెక్కాడితే డొక్కాడని ఆ నిరుపేద కుటుంబం కనీసం తినడానికి తిండి కట్టుకోవడానికి సరైన వస్త్రాలు లేక అల్లాడుతున్నారని తెలిపారు భక్తులు, తల్లికి పెరాలిసిస్ తండ్రికి అనారోగ్యం , పాప వికలాంగురాలు ఆతల్లి బాగున్నప్పుడు కుటుంబంలో అందరూ పట్టెడన్నం తినేవారు కానీ ఇప్పుడు పస్తులుంటున్న రోజులు ఎన్నో ఆపాప కు వచ్చే పెన్షన్ తోనే కుటుంబం గడవాలి కనీసం ఒక్కపూట భోజనానికే అల్లాడుతున్నారని తెలిసి జడివానను సైతం లెక్కచేయక వారి ఇంటికి వెళ్ళి తక్షణ సహాయం గా 25 కేజీల బియ్యం వారానికి సరిపడాకూరగాయలు,రెండువేలరూపాయలు నగదును అందించి మీఇంటి పెద్దకొడుకుగా నృసింహ సేవా వాహిని ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నేటి నుండి ఏనాడు పస్తులు ఉండే రోజులు రావని ప్రతినిత్యం నృసింహ భక్త కుటుంబం సహకారం ఉంటుందని అన్నారు. ఎడతెరపి లేని ఈ జడివానలో ఆకటితో అల్లాడుతున్న మాకు సహకారం అందించిన చైతన్య స్వామి కి వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఆపేద బిడ్డలు.నిజంగా మన్యంలో ఎంతో మందికి సేవలందిస్తూ అందరూ సమానమే నని రామానుజ తాత్వాన్ని లోకానికి చెపుతున్న ఈపంతులయ్య ఎందరికో ఆదర్శం.

## ఏఎంసి కాలనీ నందు దళిత మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం



భద్రాచలం జూలై 21( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏఎంసి కాలనీ నందు దళిత మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు పుట్టి రవి మాట్లాడుతూ గత సంవత్సరం గోదారులకు ఇల్లు మునిగి అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని దిక్కుతోచని స్థితిలో వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే పునరావసం పేరుమీద అరకొర సదుపాయాలు కల్పించి వరద బాధితులను నట్టేట్ల ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ప్రతిసారి వరదలు వచ్చినప్పుడు వరద బాధితులకు అండగా ఉంటాం మెరక ప్రాంతంలో ఇల్లు కట్టించి ఇస్తాం అని వాగ్దానాలు చేయడం తప్ప వరద బాధితులకు ఇల్లు కట్టించి న్యాయం చేసిన దాఖలాలు కాపాడడం లేదని వాపోయారు, ఇప్పటికైనా ప్రభుత్వం వరద బాధితుల కు అండగా ఉండి గత ప్రభుత్వం కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం లో కనకయ్య, హరీష్, సాగర్, పర్ల రామకృష్ణ, దేగల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం అమ్మవారి బోనాల జాతర

**- అద్భుతమైన సృష్టిని చూడడానికి మానవునికి (భగవంతుడు)అమ్మవారు ఇచ్చిన అపురూపమైన అవకాశం**

**- జీవిత పాఠం సందేశాత్మకమైన కథనం**




జూలై21(నిజం చెపుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెంవైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం లో వేంచేసి ఉన్న శ్రీ కోట మైసమ్మ తల్లి అమ్మవారి బోనాల జాతర జూలూరుపాడు అమ్మవారి సందేశం ప్రతి ఒక్క మనిషి ఒక్క విషయం బాగా గుర్తుంచుకోండి!మనిషికి భగవంతుడు ఇచ్చిన వర ప్రసాదం ఈ జీవితం వంద సంవత్సరాల వెనక మనం లేం వంద సంవత్సరాల ముందు ఉండబోము దైవం యొక్క యోగ నిద్రలో క్షణంలో వెయ్యో వంతు ఈ మానవ జీవితం, సృష్టించబడిన మనిషి కళ్ళుతెరిచి ఈ అద్భుతమైన సృష్టిని చూడటానికి మనకి దక్కిన ఈ అపురూపమైన అవకాశాన్ని, ఈర్ష్యాసూయలతో,వ్యర్థ పంతాలతో చేయి జార్చుకోవద్దు! చిన్నప్పుడు అమ్మ అంటుంది నీకేం తెలియదు మాట్లాడకు పెళ్లయ్యాక పెళ్ళాం అంటుంది మీకేం తెలియదు మాట్లాడకండి వయసైపోయాక పిల్లలు అంటారు నీకేం తెలియదు మాట్లాడకు ఇంతకీ తెలియని వయసేదో తెలిసి తెలియని వయసేదో అన్నీ తెలిసిన వయసేదో తెలియకుండానే మన బ్రతుకు పుస్తకం ముగిసిపోతుందిప్రతిరోజూ ప్రతి నిముషం,ప్రతి సెకనూ,మన చేతిలోంచి జారిపోయి ఇక తిరిగిరాదు మనది అనుకున్న మన ఈ శరీరం కూడా మనది కాదు!మన తాత ముత్తాతల రక్తంతో మనకి ఈ శరీరం వచ్చింది ఈ జీవనధారని మన పిల్లలకి అందించి మనం ఎప్పుడైనా వెళ్లిపోవాల్సినవాళ్ళం మనకెందుకు ఈ కొట్లాటలు! మనకెందుకు ఈ పరస్పర ద్వేషాలు!వాటిని వదిలేసి,మనం సుఖంగా బ్రతకటానికి ప్రయత్నంచేసి,ఎదుటివారిని సుఖంగా బ్రతకనిద్దాం! మనం మళ్ళీ పొందలేని ఈ జీవితాన్ని మనకి మనంగా“జీవిస్తున్నాం” అనే స్పృహతో,ఆనందంగా బ్రతుకుదాం! అనుకుంటే మళ్ళీ జన్మ ఉండగలదేమో లేకపోతే ఏదో ఒక జంతువా లేదా క్రిమి కీటకమా!మనమంతా రైల్వే వెయిటింగ్ రూమ్ లోకూర్చున్న ప్రయాణీకులం ఎవరి రైలు వస్తే వారు వెళ్ళిపోతాం ఎవరి ఆధార్ కార్డు ఎప్పుడు చినిగిపోతదో తెలియదు ఆస్తులు, అంతస్తులు, భంగళాలు, పదవులుఈ కుర్చీలు,బెంచీలు,కర్టెన్లు మనవి కావు అని తెలుసుకుంటే నిజంగా ఆనందంగా బ్రతకగలుగుతాం ఈ ప్రపంచం నుంచి వెళ్ళిపోవాల్సిన వాళ్లకి,ఈ ప్రపంచంతోఎందుకు గొడవ మనశ్శాంతిగా,వున్నంతలో సంతోషంగా బ్రతకటమే ధ్యేయంమీకు మీఇంట్లో వారికి,మీ పక్కింటి వారికీ,మీసాటి సంఘంలో అందరికీ సుఖశాంతులు,సంతోషం లభిస్తాయి కలిసి మెలసి రాగద్వేషాలు లేకుండా జీవించాలని అమ్మవారి సందేశం.

## రోటరీ ఇన్ భద్ర నూతన కార్యవర్గం ఎన్నిక




భద్రాచలం జూలై 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీసీ అను బంధ సంస్థ అయిన రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, సారపాక నందు 28వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కళాభారతీ ఆడిటోరియం లో శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ అధ్యక్షత వహించారు. ఇన్స్టాలేషన్ అధికారి డిస్ట్రిక్ట్ 3150 ప్రస్తుత గవర్నర్ శరత్ చౌదరి విచ్చేసారు. గవర్నర్ ఈ సంవత్సర కార్యవర్గ ప్రెసిడెంట్ డి. వి. ఎమ్. నాయుడు , సెక్రటరీ. వి. సాయిరామ్ , ఇతర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు . గత సంవత్సరం ఈ క్లబ్ చేసిన సేవలను కె వి ఎస్. గోవిందరావు పవర్ పాయింట్స్ ప్రెజంటేషన్ ద్వారా గవర్నర్ కి చూపించడం జరిగింది. గవర్నర్ గత సంవత్సరం క్లబ్ చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుత సంవత్సర కార్యవర్గానికి మరిన్ని మంచి కార్యక్రమాలను చేయాలని దిశా నిర్దేశం చేసారు. తన సహాయు క్లబ్ కు ఎల్లప్పుడు ఉంటుందని మాట ఇచ్చారు. ఈ సంధర్భంగా ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా పదవతరగతి లో మంచి ప్రతిభ కనబర్చిన సారపాక పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినులుస్కాలర్షిప్లు అందజేశారు. మొత్తం 27 మంది విద్యార్థినులు స్కాలర్- షిప్లు లు అందుకున్నారు.ఇదే వేదిక మీద రోటరాక్ట్ నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ అరవింద్ సెక్రటరీ చైతన్య , ఇతర కార్యవర్గ సభ్యులచె డిస్టిక్ట్ రోటరాక్ట్ రిప్రజంటటీవ్ అశోక్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రోటరీక్లబ్ డిస్టిక్ 3150 పూర్వ గవర్నర్లు శంకర్ రెడ్డి, మల్లాది వాసుదేవ్ డిప్యూటీ గవర్నర్ డి. సాంబ శివరావు అసిస్టెంట్ గవర్నర్ భూషన్ రావు,రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా పూర్వ ప్రెసిడెంట, భాస్కరరావు . నిరంజన్, శ్యామే కిరణ్, శ్రీది. రాజశేఖర్ , చెంగల్ రావు చాంద్ భాషా, ప్రఫుల్ల కుమార్, ప్రజాప్, నవీన్, రంజితే కుమార్, దేవిడ్ అతివర్, భద్రాచలం మహిళా 'సమతి సభ్యులు రేష్మా శర్మ, ఆత్మ మాధవి నాయుడు, కామేశ్వరి సువాసిని తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి అంజుష వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గుత్తదారులు పాకాల దంర్గాప్రసాద్ యు.వి. రావు, జలగం చంద్రశేఖర్, మహేష్ రెడ్డి, యేసోబు,కుమార్ తదితరులు పాల్గొన్నారు. రోటరాక్ట్ క్లబ్ తరుపున నీలి మురళి రళి. అరుణ్ సాయి సాయి, దీపక్, ప్రవీణ్ ఉమా మహేశ్వరి, రబీబు పాల్గొన్నారు.


## గిరిజన క్రీడాకారునికి సహాయం అందించిన భద్రాచలం ఎమ్మెల్యే మరియు డాక్టర్లు

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్**




భద్రాచలం జూలై 21 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెంకు చెందిన 21 సంవత్సరాల వయసున్న మోడెం వంశి 8 సంవత్సరాల క్రితం అనగా 2016లో దినసరి కూలి స్థాయి నుండీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోచింగ్ మరియు సహాయ సహకారాలతో ఈ రోజున అంతర్జాతీయ స్థాయి పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదిగాడు. ఇతను అంతర్జాతీయ స్థాయిలో జూనియర్ పవర్ లిఫ్టింగ్ విభాగంలో పోటీ పడుటకు గాను, ఆర్థిక సహాయం మరియు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు 15వేల రూపాయలు, డాక్టర్ సోమయ్య 25 వేల రూపాయలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ దంపతులు 10 వేల రూపాయలు, డాక్టర్ నరసింహారెడ్డి 5 వేల రూపాయలు, డాక్టర్ రవి కుమార్ 5 వేల రూపాయలు మొత్తంగా కలిపి 60 వేల రూపాయలు సహాయాన్ని ప్రకటించారు. సహాయం అందించిన ఎమ్మెల్యేమరియు డాక్టర్లకి మోడెం వంశీ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సింగరేణి గూడ్స్ డీకొని గొర్రెలు మృతి



నుబల్లి : జూలై 21 (నిజం చెపుతాం ) సత్తుపల్లి నుండి సింగరేణి కొత్తగుడెం కు బొగ్గు తరలిస్తున్న గూడ్స్ డీకొని గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మండల పరిధి లోని పార్థసారదిపురం కు చెందిన జోగి నాగేశ్వరావు గొర్రెలు మేతకోసం వెళ్లి పట్టాలు దాతుతుండగా సత్తుపల్లి నుండి కొత్తగూడెం కు బొగ్గు తరలిస్తున్న గూడ్స్ రైలు డీ కొనటంతో 20 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని తెలిపారు. గొర్రెలు పెంచుతూ జీవనాదారం పొడుతున్న యజమాని జీవనం కోల్పోయాడని స్థానికులు తెలిపారు.

## భారీ వర్షాలు మణుగూరు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి ప్రభుత్వం స్పందించాలి

**- సామాజిక సేవకులు కర్నే బాబురావు విజ్ఞప్తి**



భద్రాచలం జూలై 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గత వారం రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న కుండ పోత వర్షాలకు పినపాక నియోజకవర్గం అతలాకుతలం అవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మణుగూరుకు వరద ముంపును నివారించాలని ప్రజలకు భరోసా ఇవ్వాలని రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా పలు ప్రదేశాలను ఆదివారం నాడు ఆయన సందర్శించారు, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో చాకలి ఐలమ్మ నగర్ గ్రామ వాసులకు వర్షాలు పడితే రాకపోకలు చాలా ఇబ్బందిగా గురవుతున్నారు, మున్సిపాలిటీలో పంచాయతీ పరిధిలో సైడ్ డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో వర్షానికి వచ్చిన వరద నీరు మొత్తం ఇళ్లల్లో కి చేరుతున్నాయి, వీధిలైట్లు లేవు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కలిసి భారీ వర్షాల సందర్భంలో వచ్చే వరదలకు మణుగూరు ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.సుమారు 30 కుటుంబాలు పిల్ల జెల్లాలతో చాకలి ఐలమ్మ గ్రామంలో నివాసం ఉంటున్నారు వర్షాకాలం వస్తే వీళ్ళని పట్టించుకునే అధికారులు గానీ నాయకులు గానీ అటువైపు వెళ్లి చూసిన పాపాన పోలేదని ఆయన వాపోయారు.

## నీటిపారుదల అభివృద్ధి చైర్మన్ మువ్వ విజయబాబును సన్మానించిన ధరావత్ రాంబాబు మరియు దొండపాటి శ్రీనివాస్



జూలై 21 (నిజం చెపుతాం న్యూస్): వైరా ఈ రోజు హైదరాబాద్ లో తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపడుతున్న గౌరవనీయులు మువ్వ విజయ్ బాబుని మ ర్యాద పూ ర్వ క ం గా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ధరవత్ రాంబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు లు కలిసి బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించడం జరిగినది.

## వన మహోత్సవంలో పాల్గొన్న.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, 21 జులై ( నిజాం చెపుతాం ) :- ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ గౌరవ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల సుదర్శన్ నగర్ కాలనీలోని రోడ్డు నెం. 6 ఏ లో వన మహోత్సవం ను పురస్కరించుకొని కమ్యూనిటీ ఆఫీస్ ప్రాంగాణంలో మొక్కలను నాటిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ గౌరవ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ఆఫీస్ ను కార్పొరేటర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..పచ్చని ప్రగతికి మెట్లు ప్రతిఒక్కరూ ఇంటికో చెట్టు నాటలని సూచించారు. చెట్లు నాటడం వలన కాలుష్యం నివారించవచ్చు అని తెలిపారు. కాలనీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ గారికి వివరించగా సంబంధిత అధికారులకు ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఉపేందర్, ప్రెసిడెంట్ కృష్ణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, సుదర్శన్ నగర్ బస్తీ యూత్ ప్రెసిడెంట్ రమేష్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ట్రెజరర్ సుధాకర్, జాయింట్ ట్రెజరర్ కోటేశ్వరరావు, సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ విష్ణు, జగదీశ్, రాజేంద్ర చారీ, యోగేష్, సుబ్రహ్మణ్యం, నిర్మల్ కుమార్, యోగానంద, శ్రీధర్ రెడ్డి, అరుణ్, జిహెచ్ఎంసి అర్బన్ ఫారెస్ట్ సూపెర్వైసర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ పేట్ లో ఘనంగా బొడ్రాయి వేడుకలు







మహేశ్వరం, జూలై 21 నిజం, న్యూస్ ప్రతినిధి: అమీర్ పేట్ లో బొడ్రాయి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామ ప్రజలు బొడ్రాయి, బోనాల ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ బొడ్రాయి మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గం ఇంచార్జి అందేల శ్రీరాములు యాదవ్, పి. కౌశిక్ రెడ్డి తో పాటు మండలంలో ఉన్న నాయకులు రాజకీయాలకతీతంగా పాల్గొని గ్రామ దేవతలకు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బసవ శ్రీశైలం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, మాజీ ఎంపీటీసీ కుమారి రాయప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన యాదయ్య, వత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, గుండెమోని అంజయ్య ముదిరాజ్, ఆవుల యాదయ్య, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, బిజెపి నాయకులు కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకుడు పాపయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు టి. యాదీష్ మండల అధ్యక్షుడు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## 20 తారీకొచ్చినా జీతాలు పడలే..

**- 010 ట్రెజరీ ద్వారా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి**

**- మోడల్ స్కూల్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ టేనావతి**



చేవెళ్ల, జూలై 20 (నిజం న్యూస్) : పనిచేసిన కాలానికి జీతాలివ్వండి మహాప్రభో అని అడుక్కోవాల్సిన దుస్థితికి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. చేవెళ్ళ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో జీతాల కోసం ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టేనావతి మాట్లాడుతూ.. ఈనెల 20వ తారీకు వచ్చినప్పటికి ఇంతవరకు కూడా జీతాలు రాలేదని, ఏదో ఒకనెల అయితే, భరిస్తాం గాని ప్రతి నెల ఇదే తంతు జరుగుతుందని తెలిపారు. దీని మూలంగా బ్యాంకుల ఈఎంఐలు, పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, పాల బిల్లు, నీళ్ల బిల్లు, ఇంట్లో సరుకులు, ఇలా ఇతర అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తుందని, మరోవైపు కొంతమంది ఉపాధ్యాయులు బ్యాంకుల్లో తెచ్చిన అప్పులకు ఈఎంఐలు సకాలంలో కట్టకపోవడంతో బ్యాంకుల్లో చెక్ బౌన్స్ అవుతుందని, సిబిల్ స్కోరు పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 010 ట్రెజరీ ద్వారా ఒకటో తారీకునే జీతాలు చెల్లించాలని కోరారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు జీతం ఒకటో తారీకుకు పడకపోతే కుటుంబం ఎలా గడపాలని ప్రశ్నించారు. 11 సంవత్సరాలు గడిచిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, డిమాండ్ చేశారు. అంతే కాకుండా 3 నెలల నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, అవర్లీ బేస్డ్ టీచర్లకు కూడా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఉపాధ్యాయులు ఉద్యమానికి దిగుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, వంశీధర్ రెడ్డి, లక్ష్మీప్రసాద్ గౌడ్, రుక్మిణి, శ్రీదేవి, మల్లీశ్వరి, ఆస్మా, ఆమీర్, అనంత, యశోద, సుధీర, ఆంజనేయులు, శ్రీనివాస్, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ సర్కార్

**- కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మెదక్ ఇంచార్జ్ తుమ్మేటి వెంకటరెడ్డి..**



మాడ్గుల జులై 21(నిజం చెపుతాం)బీఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మెదక్ జిల్లా ఇంచార్జ్ తుమ్మేటి వెంకట్ రెడ్డి విమర్శించారు.ఆదివారం మాడ్గుల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఒకే విడతలో షరతులు లేకుండ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పారని ఋణమాఫీ విషయంలో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు భరోసా 15 వేలు,కౌలు రైతులకు 12 వేలు ఇస్తామని చెప్పిన ఇప్పటివరకు వాటి ఊసే లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఫసల్ బీమా యోజనను ప్రవేశపెట్టిన రాష్ట్రంలో అమలు కావడం లేదని వెంటనే ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండ పాలాభిషేకాలు,ఆర్భాటాలు ఎందుకని ఆయన అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు పెట్టకుండ రైతులందరికీ ఋణమాఫీతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో, బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన డిమాండ్ చేశారు.

## దిల్ సుక్ నగర్ సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



మహేశ్వరం, జూలై 21 నిజం, న్యూస్ ప్రతినిధి: గురు పౌర్ణమి సందర్భంగా దిల్ సుక్ నగర్ లో ప్రసిద్ధిగాంచిన శిరిడి సాయిబాబా ఆలయంలో మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాలకిషన్ బాలన్న, నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్ యాదవ్, జంగారెడ్డి, దేవాలయ పాలక మండలి సభ్యులు మల్లయ్య గుప్తా, యాదయ్య గుప్తా, శ్యామ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





**- ప్రత్యేక పూజలు చేసిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

అమీన్పూర్ జూలై 21 (నిజం చెపుతాం)అమీన్ పూర్ మున్సిపాలిటీ ఎన్ ఆర్ ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ మరియు బీరంగూడ శివాలయం గోశాల లోని సాయి బాబా ఆలయంలో గురుపూర్ణిమ వేడుకలు ఎంతో వైభవంగా సాగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు అదేవిధంగా భక్తులు పెద్దసంఖ్యలో సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

## రైతు బీమా కు దరఖాస్తు చేసుకోండి

**- మండల వ్యవసాయ అధికారి నాగమణి.**



మహేశ్వరం, జూలై 21 నిజం, న్యూస్ ప్రతినిధి:రైతు బీమా కొరకు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. గత నెల జూన్ 28 నాటికి కొత్తగా పాస్ బుక్కులు వచ్చినవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గతంలో బీమ చేసుకున్నవారు కుటుంబంలో ఎవరైనా చనిపోయిన ఎలాంటి మార్పులకైనా ఈ నెల 30 వరకు తుది గడువు ఉందని ఆమె పేర్కొన్నారు. కొత్తగా పాసుబుక్కులు వచ్చిన రైతులకు మాత్రమే భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసుబుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు లను సంబంధిత ఏవో, వి ఈ వో సమక్షంలో దరఖాస్తు మీద సంతకం పెట్టవలసి ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయస్సు కలిగిన రైతులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని ఆమె చెప్పారు. ఆగస్టు 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

## బి.ఎం.ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- బి.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.ప్రదీప్ కుమార్.**




పటాన్ చెరు జులై 21 (నిజం చెపుతాం)ఈనెల 23న జరిగే బి.ఎం.ఎస్ 70 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం నాడు సంగారెడ్డి లోని బి.ఎం.ఎస్ జిల్లా కార్యాలయంలో బి.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు టి,నరసింహారెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ బి.ఎం.ఎస్ భారతదేశంలోని సంఘటిత,అసంఘటిత కార్మిక రంగాల్లో సేవలు చేస్తూ కార్మికుల మన్ననలు పొందుతుందని హర్షం వ్యక్తం చేశారు.భారతీయ,మజ్దూర్,సంఘ్ జాతీయ కార్మిక సంఘాల్లో మొదటి స్థానంలో ఉందని అన్నారు.అనేక పరిశ్రమల్లో మెరుగైన వేతన ఒప్పందం బి.ఎం.ఎస్ ద్వారా కార్మికులకు లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.రాజకీయాలకు దూరంగా ఉంటూ కార్మికుల సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతో బి.ఎం.ఎస్ సేవలాందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.బి.ఎం.ఎస్ లో రాజకీయ నాయకులు ఉండరని కార్మికులే నాయకత్వం వహించి కార్మికుల సమస్యలను లోతుగా పరిశీలించే అవకాశం కేవలం బి.ఎం.ఎస్ యూనియన్ లోనే ఉందని అన్నారు.ఈనెల 23న బి.ఎం.ఎస్ 70 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని పరిశ్రమల ముందు,మండల కేంద్రాల్లో బి.ఎమ్.ఎస్ నాయకత్వం కార్మికులతో కలిసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనిల్ కుమార్ యాదవ్





శేరిలింగంపల్లి,జూలై 21 (నిజాం చెపుతాం ):- గురు పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గౌ.గడ్డం ప్రసాద్ తో కలిసి పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాల సందర్భంగా రేణుకా ఏళ్ళమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు





శేరిలింగంపల్లి, 21 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని హెచ్.సి.యు టెలిఫోన్ క్వార్టర్స్ లోనీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం లో బోనాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవి కుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆలయ కమిటీ వారికి సూచించారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ



చేవెళ్ల, జూలై 21 (నిజం న్యూస్) : రైతు బీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని చేవెళ్ల మండల వ్యవసాయాధికారి తులసి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు 2024 సంవత్సరం బీమా కోసం 2024 జూన్ 28వ తేదీ వరకు కొత్త పట్టాదారు పాస్ బుక్‌లు వచ్చిన రైతులు మాత్రమే అర్హులని, వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు గానూ వయో పరిమితి 18 ఏండ్ల నుంచి 59 ఏండ్ల వయసు ఉన్న రైతులు అర్హులని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలతో మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ విస్తరణ అధికారికి నేరుగా అందజేయాలని వివరించారు. ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇంతకుముందే నమోదు చేసుకున్న రైతులు ఎమైనా సవరణలు ఉంటే సరిచేసుకోవాలని, ప్రమాదవశాత్తు నామినీ చనిపోయినా, కొత్త నామిని మార్పు కోసం ఈనెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తులసి తెలిపారు.

## మంఖాల్ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జూలై 21 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖా ల్లో జరిగిన బోనాల ఉత్సవాలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని గ్రామదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా వర్ధిల్లాలని ఆమె వేడుకున్నారు. పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాదావత్ రవినాయక్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు, వీరేష్ గౌడ్, శ్రీలత నాజర్ ఖాన్, అన్వేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన డీఎంహెచ్ఓ ఏవో



చేవెళ్ల, జూలై 21 (నిజం న్యూస్) : రంగాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి(డీఎంహెచ్ఓ ఏవో)గా మహమ్మద్ షఫియోద్దీన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డీఎంహెచ్ఓ ఏవోగా విధులు నిర్వహించిన కొండాబత్తిని అశోక్ కుమార్ కాలేయ సంబంధిత వ్యాధితో మృత్యువాత పడడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ స్థానంలో తాత్కాలిక డీఎంహెచ్ఓ ఏవోగా హెచ్ఈఈఓ శ్రీనివాస్ ఇంచార్జ్ గా కొనసాగారు. రెగ్యులర్ బదిలీలలో భాగంగా సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ షఫియోద్దీన్ రంగారెడ్డి డీఎంహెచ్ఓ ఏవోగా బదిలీపై వచ్చారు. శనివారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావ్, వైద్య సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం మహమ్మద్ షఫియోద్దీన్ మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి మహబూబ్ నగర్, మెదక్, నల్లగొండ జిల్లాలో సేవలందించినట్లు, అలాగే రంగారెడ్డి జిల్లాలో కూడా కొంత కాలం పాటు పనిచేసినట్లు చెప్పారు. తాను అందరికి అందుబాటులో ఉండి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## మానవతా దృక్పథం చాటుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, జూలై 21 నిజం, న్యూస్ ప్రతినిధి: ఆపదలో ఆదుకునే దయాగుణం అది కొందరిలోనే ఇమిడి ఉంటుంది. అటువంటి దయాగుణం గల వారే మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి. వివరాలలోకి వెళితే ఆదివారం అమీర్ పేట్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి వేడుకలకు ఆయన బయలుదేరి వెళుతున్నాడు. ఆయన బయలుదేరుతున్న సమయంలో మార్గమధ్యలో ఒక వ్యక్తి టూ వీలర్ పై వెళ్తూ స్కిట్ అయ్యి కింద పడిపోయాడు. అది గమనించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తన వాహనాన్ని ఆపి అతనికి ప్రాథమిక చికిత్సను అందించి తన అనుచరులతో కలిసి తన వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. మానవతా దృక్పథంతో ఆపదలో వెంటనే స్పందించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని ప్రజలు హర్షిస్తున్నారు.

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



చేవెళ్ల, జూలై 21 (నిజం న్యూస్) : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర కన్నులపండువగా కొనసాగుతున్నది. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివెళ్తున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని, మహంకాళి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యేకి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సందర్భంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరెందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెంటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీల అప్పీళ్లను పరిష్కరించాలి



భద్రాచలం జూలై 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ బదిలీల కు సంబంధించిన వివిధ కేటగిరీల ఉపాధ్యాయుల అప్పీళ్లను పరిష్కరించాలని ప్రాజెక్టు అధికారి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు ఆఫీసర్ .రాహుల్ కు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా కమిటీ వినతి పత్రం సమర్పించడం జరిగింది. గత బదిలీలలోమహిళాఉపాధ్యాయులచే స్థానభ్రంశం పొందిన పురుష ఉపాధ్యాయులకు మరియు సూపర్ న్యూమరరి పోస్టుల నుండి రెగ్యులర్ పోస్టులలోనికి సర్దుబాటు చేయబడిన ఉపాధ్యాయులకు ఎన్టైటిల్మెంట్ పాయింట్స్ లో నష్టం జరుగుతున్నందున, అదేవిధంగా గతంలో నాలుగో కేటగిరి లో పనిచేసిన ఉపాధ్యాయులకు నష్టం జరుగుతున్నందున న్యాయం చేయాలని కోరడం జరిగింది. ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు ఉపాధ్యాయ దర్శిని పత్రిక సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి జిల్లా కార్యదర్శులు డి. ఉమాదేవి, ఎ.రామ్ చంద్ లు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే...







**- ఇబ్బందులు పడుతున్న జనాలు**
**- పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు**

గండిపేట్, జూలై 21 (నిజం చెపుతాం): వర్షం పడిందంటే రోడ్లపై వర్షం నీరు నిలిచి స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఈ విషయంపై జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని బాపుగాట్ గాంధీ నగర్ లో గత కొన్ని నెలల క్రితం డ్రైనేజీ పైప్ లైన్ కోసం తవ్వి రోడ్డు వేయడం మరిచిపోయాడు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షంతో బస్తీలలో వరద నీరు చేరుకొని స్థానిక ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా మొత్తం బురదమయం కావడంతో వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని వెంటనే మరమ్మతులు చేపట్టి రోడ్డును వేయాలని లంగర్ హౌస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ జిహెచ్ఎంసి అధికారులను కోరారు. వచ్చే ఆదివారం బోనాల జాతర ఉండడంతో మహిళలు బోనాలను ఎత్తుకొని ఈ బురదమయమైన రోడ్డుపై ఎలా వెళ్తారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా స్కూలుకు వెళ్లే చిన్నారులు విద్యార్థులు కూడా ఈ బురద నీటిలో నుంచి వెళుతున్నారు. అధికారులు వెంటనే రోడ్డును వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ తల్లి) ఐదో పూజ...







**- ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ కమిటీ సభ్యులు ...**
**- లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు...**

గండిపేట్, జులై 21 (నిజం చెపుతాం): బోనాల జాతరలో భాగంగా సికిందరాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. గోల్కొండ కోట శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) బోనాల జాతరలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఐదో పూజ నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలను అమ్మవారికి సమర్పించారు. కాగా లంగర్ హౌస్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, ఎస్సై రాజు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అరవింద్ మహేష్ కుమార్, జీవన్ సింగ్, మాజీ చైర్మన్ జగదీష్ యాదవ్, చంటిబాబు, నాగులపల్లి శ్రీకాంత్, శివశంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. పాతబస్తీ లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి గోల్కొండ శ్రీ జగదాంబికా (ఎల్లమ్మ తల్లి), శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ ప్రొఫెషనల్ వర్కర్స్ అధ్యక్షుడు సాయిబాబా చారి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. శివరాజు సోను, సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి



**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.**

మహేశ్వరం, జూలై 21 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల మరియు మంకల్ గ్రామాలలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్ పాల్గొని అమ్మవారి ఘటాలకు మరియు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ ఆషాడ మాసం బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్, కౌన్సిలర్లు జపాల భావన సుధాకర్, శివకుమార్ గౌడ్, మౌనిక మహేందర్ ముదిరాజ్, బోధ యాదగిరిరెడ్డి, జై రాజ్, బాకీ విలాస్, బిజెపి సీనియర్ నాయకులు కాటం భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరం ఆయితే తప్ప బయటికి ఎవ్వరూ రాకూడదు



కరకగూడెం జులై 21 ( నిజం న్యూస్ ):గత రెండు, మూడు రోజులనుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు,వర్రెలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కరకగూడెం ఎస్ఐ ఎ రాజేందర్ తన సిబ్బందితో కలసి వాటిని పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన అయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు ఎప్పటికీ అప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే వరదలకు చేపలకు వెళ్ళడం, వాగులు,వంకలు, వర్రెలు దాటండం వంటివి చెయ్యకుడాదని తెలిపారు.విపరీతంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉంటు ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలి అంటె 8712682102 ఫోన్ నెంబర్ కి సమాచారం అందించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



భద్రాద్రి కొత్తగూడెం జులై 21ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామం లో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ మరియు పోలీస్ అధికారుల తో వరద వల్ల జరిగిన పంట నష్టం మరియు తర్వాత తీసుకో వలసినచర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను వారు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేదు కాదని తెలిపారు.ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలనుసమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలనికలెక్టర్ ను కోరారు.రెవెన్యూ అధికారులను వరదలు అనంతరం తీసుకున్న చర్యలు పై వివరణ అడగగా ఆర్డిఓ కొత్తగూడెం మాట్లాడుతూ వరద గురి అయిన గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని తెలిపారు. కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఈరోజు సాయంత్రం లోపల అందజేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారితో మండలంలోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ మరియు శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని. వరదల అనంతరం అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధించాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది,వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటిది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ మరియు. రోడ్లు భవనాల ఇంజనీర్లతో మాట్లాడుతూ వరద వల్ల తెగిపోయిన రోడ్లు, ఓవర్ బ్రిడ్జిలు వద్ద జరిగిన డ్యామేజీ కి ముందుగా గ్రావెల్ పోసి ప్రజారావాణా కి ఇబ్బంది కలగకుండ చూడాలన్నారు. వర్షాలు తగ్గాక శాశ్వత ప్రాతిపదికన రోడ్డు రిపేరు చేయొచ్చు అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో శిథిలావస్థ లో వున్న భవనాలు గుర్తించి వెంటనే అట్టి భవనాలను కూల్చివేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా వాటి స్థానంలో తాత్కాలికంగా షెడ్లు లేదా వేరే భవనంలోనికి పాఠశాలలు మార్చాలని విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు.వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ వరద వల్ల అశ్వరావుపేట మండలంలోని వరి పొలాలు ఎంత మేరకు నష్టపోయాయో సర్వే సిద్ధం చేయాలన్నారు, పత్తి పొలాలకు, ఆయిల్ ఫామ్ తోటలలో ఎంతవరకు ఎంత మేరకు ఇసుక మేటలు పేరుకు పోయాయో తనిఖీ చేయాలన్నారు. నష్టపోయిన రైతులు తదుపరి ఏ పంట వేయాలి అనుకున్నారో తెలుసుకుని వారికి తగిన విత్తనాలు అందజేయాలన్నారు.నష్టపోయిన రైతులు అందరికీ సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పూర్తి నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తే అట్టి నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతు కి ప్రభుత్వ సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.అశ్వారావు పేట పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ వారందరూ ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా కలెక్టర్, మరియు ఎస్పీ గారికి తెలియజేయాలని,విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, వర్షాకాలం పూర్తి అయ్యేవరకు జిల్లా యంత్రాంగం అందరూ తమ తమ కార్య స్థానంలో ఉండి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు.అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని,ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవులపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు మణుగూరు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి ప్రభుత్వం స్పందించాలి

- సామాజిక సేవకులు కర్నే బాబురావు విజ్ఞప్తి

భద్రాచలం జూలై 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గత వారం రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న కుండ పోత వర్షాలకు పినపాక నియోజకవర్గం అతలాకుతలం అవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మణుగూరుకు వరద ముంపును నివారించాలని ప్రజలకు భరోసా ఇవ్వాలని రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా పలు ప్రదేశాలను ఆదివారం నాడు ఆయన సందర్శించారు, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో చాకలి ఐలమ్మ నగర్ గ్రామ వాసులకు వర్షాలు పడితే రాకపోకలు చాలా ఇబ్బందిగా గురవుతున్నారు, మున్సిపాలిటీలో పంచాయతీ పరిధిలో సైడ్ డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో వర్షానికి వచ్చిన వరద నీరు మొత్తం ఇళ్లల్లో కి చేరుతున్నాయి, వీధిలైట్లు లేవు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కలిసి భారీ వర్షాల సందర్భంలో వచ్చే వరదలకు మణుగూరు ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.సుమారు 30 కుటుంబాలు పిల్ల జెల్లాలతో చాకలి ఐలమ్మ గ్రామంలో నివాసం ఉంటున్నారు వర్షాకాలం వస్తే వీళ్ళని పట్టించుకునే అధికారులు గానీ నాయకులు గానీ అటువైపు వెళ్లి చూసిన పాపాన పోలేదని ఆయన వాపోయారు.

## ప్రత్యేక పాలన.. పారిశుధ్యానికేదీ లాలన..!




కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 21( నిజం చెపుతాం న్యూస్)పల్లెసీమలు అభివృద్ధికి పట్టుకొమ్మలు అన్న మహాత్ముడి మాటలు నీటిమూటలవుతున్నాయి. అధికార యంత్రాంగం పట్టింపులేని తనం ఇందుకు నిదర్శనం అవుతోంది. పంచాయతీల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక పాలన వచ్చింది. పేరుకే ప్రత్యేకం కానీ, పనుల్లో ఆ ప్రత్యేకత కనిపించడంలేదు. పడకేసిన పనులు :గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పడకేసింది. అసలే వర్షాకాలం చిత్తడి పెరిగిపోతోంది. దీనికితోడు గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలి ప్రజలు మంచం పడుతున్నారు. బాన్సువాడ మండలం కొనాపూర్, సంగోజిపేట, హన్మజీపేట, వర్ని మండలం జలాల్పూర్ తదితర గ్రామాల్లో అంటువ్యాధులు పెరిగిపోతున్నాయి. హన్మజీపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నా వైద్యాధికారి లేక పర్యవేక్షణ కరువై పట్టింపులేని చందంగా మారింది. క్లోరినేషన్ సక్రమంగా చేయక పోవడంతో శుద్ధ జలం అందడం లేదు. గ్రామాల్లో అంతర్గత రహదారులు, మురికి కాలువలు సక్రమంగా శుభ్రం చేయక దుర్గంధం వెదజల్లుతోంది. అపరిశుభ్ర ప్రాంతాలు, మురికి కూపాల్లో కుక్కలు, పందుల సంచారంతో రోగాలు ప్రబలుతున్నాయి. పిచ్చి మొక్కలు పెరిగి దోమల బెడద ఎక్కువైంది. పల్లెల్లో కనీస అవసరాలు, ఇబ్రహీంపేట్ గ్రామపంచాయతీ లోని బోయివాడలో లైట్లు వెలిగాక రాత్రి వేళలో బయటకు వెళ్లాలంటే జనాలు జంకుతున్నారు సౌకర్యాల పట్ల ప్రత్యేకాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని మండలంలోని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు

## గురు పౌర్ణమి సందర్భంగా బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21,( నిజం న్యూస్ ) ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ బాగాయత్ లో ఆదివారం ఉదయం బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో అభిషేకము అర్చనలు ప్రత్యేకించి కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి, అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు, సుమారు 500 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆలయ పురోహితులు భక్తులకు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు,

## ధర్మపురి కాలనీ సాయి బాబా ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 21,( నిజం న్యూస)గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఉప్పల్ ధర్మపురి కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా సాయి బాబా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి కాలనీ సాయిబాబా దేవాలయ చైర్మెన్ మధుకర్ రెడ్డి ,మాణిక్ ప్రభు ,లక్ష్మయ్య పర్వేశ్ కుమార్ సింగ్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజార్ జగన్నాథ్ గౌడ్ ,ఆగం రెడ్డి ,సందీప్ భూషణ్ , జంగయ్య గీత , ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మద్నూర్ సాయిబాబా మందిరంలో వైభవంగా గురుపౌర్ణమి ఉత్సవం




( నిజం న్యూస్ జూలై 21 ఆకాష్ జుక్కల్ ) కామారెడ్డి జిల్లా:మద్నూర్ మండల కేంద్రంలోని గంగ్ శెట్టి హనుమాన్ మందిరం వద్ద గల సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం కాకడ హారతీ అనంతరం బాబావారికి పంచామృత మంగళస్నానం చేపట్టారు. అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు అన్నీ ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. మహారాష్ట్రకు చెందిన భక్తులు సైతం పాల్గొన్నారు. సాయంత్రం పల్లకి సేవా, రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## భూలక్ష్మి దేవాలయం లో మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 21,( నిజం న్యూస్)ఉప్పల్ ఓల్డ్ భరత్ నగర్ లోని భూలక్ష్మి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహొత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఉప్పల్ కు చెందిన ముత్యం కుటుంబం సమక్షంలో కన్నయ పంతులు ఆధ్వర్యంలో భూలక్ష్మి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం లో ముత్యంగారి బీరప్ప ,ముత్యంగారి రవి ,శ్రీనివాస్ ,ముత్యంగారి రాజు ,ముత్యంగారి కిషన్ ,గూడ భాస్కర్ ,గౌరిగ జగన్ ,గౌరిగ వెంకటేష్ ,గౌరిగ నాగేశ్ ,గౌరిగ మహేష్ ముత్యంగారి రాము , లక్ష్మణ్ , రాకేష్ ,నవీన్ ,నర్సింగ్ ,ప్రశాంత్ రెడ్డి ,రమేష్ , తదితరులు పాల్గొన్నారు

## షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి పర్వదినాన ప్రత్యేక పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21,( నిజం న్యూస్ )చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో గత 25 సంవత్సరాల నుంచి గురుపూర్ణిమ పండగ సంబరాలు ఎంతో అంగరంగా వైభవంగా చేస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి కి వారి కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు,వేణు గోపాల్ , రత్నవేలు, ప్రకాష్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారులి అనంతరం సుమారు 2000 మంది భక్తులకి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు,కార్యక్రమంలో నాయకులు కౌకొండ జగన్ , ముద్దం శ్రీనివాస్, ఫోటో బాలు,బింగి శ్రీనివాస్, బాలు ,శ్యామ్ మొదలవారి పాల్గొన్నారు,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21,( నిజం న్యూస్)**మన



బాగును కోరుకుంటూ మనకు మంచి మార్గాన్ని సూచించే ప్రతి శ్రేయోభిలాషి గురువుతో సమానమని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురు పౌర్ణమి పర్వదినాన్నిలి పురస్కరించుకొని బోడుప్పల్ కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్, కాలనీలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చే తల్లిదండ్రులు మొదటి గురువులైతే,చదువు చెప్పే మాస్టర్ రెండవ గురువు అయితే మన జీవితంలో సరైన మార్గాన్ని చూపించే వారెవరైనా గురువుతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహా రెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, తోటకూర చందర్ యాదవ్,కాలనీ మసులు పాల్గొన్నారు

## కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




కల్వకుర్తి వెల్దండ జులై 21 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం 3వ రోజు కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈనెల (జూలై) 27వ తారీఖు వరకు కొనసాగనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి. వెల్దండ ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూనియోజకవర్గ నిరుపేద ప్రజలకోసం ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిని అందుబాటులోకి తీసుకువచ్చామని,ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఇక్కడ ముఖ్యంగా కంటి శుక్లాలకు సర్జరీలు చేయడం జరుగుతుంది,ఈ కంటి శుక్లాల సర్జరీ ఖర్చుతో కూడుకున్నది,ఆర్థిక ఇబ్బందుల వలన చాల మంది ఈ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సర్జరీ చేస్తించుకోలేని పరిస్థితులలో ఉన్నారు,వారందరినీ దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈనెల 27 వరకు ఈ శిభిరం కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్,దళపతి గౌడ్,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు,పంతుల నాయక్,నరేందర్ గౌడ్,యువజన నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మల్లయ్య,రమేష్ నాయక్,కొండల్ యాదవ్,శివ,సలీం,అభినవ్ రెడ్డి,యూసఫ్ బాబా,గణేష్,మల్లేష్,హస్సన్,శేఖర్,శ్రీపతి,శ్రీను నాయక్,శివ కాకి,రఘు,లక్ష్మణ్,శ్రీను,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- డీఎస్పీ ఎన్ లింగయ్య.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 21 (నిజం న్యూస్)ఇటీవల కాలంలో సైబర్ మోసాలుఅధికమవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ ఎన్ లింగయ్య శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ ప్ర భుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఎదో ఒక బ్యాంకు పేరిట, వాట్సప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు బ్యాంక్ పిక్చర్ లోగో తో వాట్సాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారని, దీన్ని మనము అసెప్ట్ చేస్తే మన వాట్సప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుందనీ, దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే, యు పి ఐ ద్వారా డబ్బులు కాజేసే అవకాశం ఉందని తెలిపారు. గుర్తించదగని ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదనీ మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇంస్టాల్ చేసుకోవాలన్నారు. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చేయాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. జీవో వి. ఇన్ వెబ్సైట్లో రిపోర్టు చేయాలన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వీలైనంత తొందరగా దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి రిపోర్ట్ చేయడం ద్వారా మీరు కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

## వర్షభావ పరిస్థితులపై రేవల్లి మండల,గ్రామాల ప్రజలకు,రైతులు అప్రమత్తంగా ఉండాలి

**వాడల పర్వతాలుగారు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



నిజం న్యూస్ రేవల్లి మండలం జులై 21మండలంలో గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున రేవల్లిమండల గ్రామాలల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రాకూడదని రేవల్లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లివాడల పర్వతాలు గారు మాట్లాడుతూ రేవెల్లిమండల గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. కోరారు రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాలల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు ఉన్నందున కాలువల ప్రవాహము పెరిగే అవకాశము ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల సంబంధిత అధికారులు తెలపాలి%ఽ%పోలీస్ వారికి సమాచారము ఇవ్వాలని కోరారు గ్రామాలలో ఉన్న మట్టి ఇళ్లల్లో ఉండకూడదు ప్రజలు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదని,చిన్న పిల్లలను తల్లిదండ్రులు వర్షభావ పరిస్థితుల వల్ల ఇంటి నుండి బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు

## గురు పౌర్ణమి సందర్భంగా గురువుల ఆత్మీయ సమ్మేళనం




వెల్గటూర్ జులై 21(నిజం చేపుతాం ) వెల్గటూర్ మండలంలోని స్థానిక హర్ష, శ్రీ హర్ష మరియు హర్ష శ్రీ కళాశాలాల యాజమాన్యం, అధ్యాపక బృంద కలిసి కిషన్ రావు పేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్ద గురు పౌర్ణమి పురస్కరించుకుని హర్ష, శ్రీ హర్ష మరియు హర్ష శ్రీ, జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రధాన అధ్యాపకులు వారి కళాశాలలో గత 20 సంవత్సరాలుగా అధ్యపకులుగా సేవలు అందించిన వారికి సన్మానించిన యాజమాన్యం,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్య వ్యవస్థలో ప్రయివేటు అధ్యాపకుల సేవలు వెలకట్టలేనివి ,వారు నిరంతర విద్యా శ్రమికులు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల కారాస్పాండ్ ఎర్రంశెట్టి మునిందర్,ప్రిన్సిపాల్ సిరిపురం ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం అందరు కలిసి ఇంతటి భారీ వర్షంలో కూడా అందరు ఒక చోట కలిసి వారి వారి అనుభూతులను పంచుకున్నారు. అదే విదంగా అధ్యాపకులు వారి యాజమాన్యంను సన్మానం చేశారు. తరువాత యాజమాన్యం వారి అధ్యాపకులను సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో యాజమాన్యం మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







కల్వకుర్తి వెల్దండ జులై 21 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని ఎస్.ఎస్.సి 2006 - 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా వెల్దండ ఆకృతి ఫంక్షన్ హాల్లో 21-07-2024 ఆదివారం పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మిత్రులు వారి అనుభవాలు,అభిప్రాయాలు తోటి మిత్రులతో పంచుకోవడం ఆట,పాటలతో సంతోషంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అరిఫ్,బాబా, సద్దం,అయుబ్, రమెష్, దెవెందర్,రవి, మల్లెష్, బలరాజు,అంబేద్కర్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరా లో అంతరాయం

**- ఏఈబి కిరణ్ కుమార్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 21,( నిజం న్యూస్) ఉప్పల్ లో రోడ్డు వైడ్ చేయడం వల్ల విద్యుత్తు లైన్లను మారుస్తున్న తరుణంలో విద్యుత్ సప్లై లో అంతరాయం కలగని ఉందని ఉదయము 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇండస్ట్రియల్ ఏరియాస్ ఉప్పల్ సబ్ స్టేషన్ రెండు సరఫర ప్రాంతాలు బాలకృష్ణ నగర్ కెసిఆర్ నగర్ సాయికృష్ణ కాలనీ శ్రీరామ కాలనీ వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ సావేరా కాలనీ కురుమ నగర్ సత్యనగర్ కేటీఆర్ నగర్ భరత్ నగర్ రోడ్ నెంబర్ 10 శ్రీనగర్ కాలనీ కామాక్షి పురం రామంతపూర్ ఏరియా లో కూడా అంతరాయం కలుగుతుందని బి కిరణ్ కుమార్ రెడ్డి ఏఈ ఆపరేషన్ ఉప్పల్ భగయత్ తెలిపారు,

## మహాలక్ష్మి అమ్మవారి బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 21, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లక్ష్మి సిల్క్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలలో ఒకటని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ప్రదలందరి పై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.